




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 239, పేజీలు - 08

శనివారం, ఫిబ్రవరి 14, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







## పుర "పోరు"లో హస్తం హవా

### - ఏ పార్టీకి ఎన్ని స్థానాలు వచ్చాయంటే.?



- 116 మున్సిపాలిటీలకు గాను 66 కైవసం చేసుకున్న అధికార పార్టీ
- 13 మున్సిపాలిటీలతో రెండో స్థానంలో బీఆర్ఎస్
- 37 చోట్ల హంగ్.. ఛైర్మన్ ఎన్నికల్లో స్వతంత్రులదే కీలకపాత్ర
- ప్రధాన కార్పొరేషన్లలోనూ కొనసాగిన కాంగ్రెస్ ఆధిపత్యం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటోంది. మొత్తం 116 పురపాలికలు, 7 నగరపాలికలకు ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరగ్గా నేడు ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా మున్సిపాలిటీల్లో హస్తం పార్టీ జెండాను ఎగురవేయగా ఆ తర్వాత స్థానంలో హంగ్ ఏర్పడటం గమనార్హం. చాలా పురపాలికల్లో మెజార్టీ మార్కును ఏ పార్టీ అందుకోకపోవడంతో హంగ్ ఏర్పడింది. దీంతో ఆ స్థానాలను ఎలాగైనా దక్కించుకుని ఛైర్మన్ పీఠాన్ని వశం చేసుకోవాలని పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే గెలిచిన కౌన్సిలర్లు చేజారకుండా కాపాడుకోవడమే కాకుండా స్వతంత్రులు, ఇతర పార్టీ కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకునే ఎత్తులు వేస్తున్నాయి. మొత్తం 116 మున్సిపాలిటీల్లోని 2,582 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 1347 వార్డుల్లో విజయం సాధించింది. అదే సమయంలో 116 మున్సిపాలిటీలకు గానూ 64 మున్సిపాలిటీల్లో హస్తం పాగా వేసింది. ఆ తర్వాత బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ 717 వార్డులను గెలుచుకుంది. ఇక బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీల్లో గులాబీ జెండాను ఎగురవేసింది. మరోవైపు బీజేపీ 261 వార్డుల్లో విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఏకంగా 256 వార్డుల్లో జయకేతనం ఎగువేశారు.

ఇక 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీ పూర్తి మెజారిటీ వార్డులను గెలుచుకోకపోవడంతో అక్కడ హంగ్ ఏర్పడింది. అదే సమయంలో మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ) కైవసం చేసుకోవడం గమనార్హం. మున్సిపాలిటీలతో పాటు ఏడు కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తన సత్తా చాటింది. రామగుండం, మంచిర్యాల, నల్గొండ, కొత్తగూడెం కార్పొరేషన్లను హస్తం పార్టీ సొంతం చేసుకుంది. మంచిర్యాలలో 60 వార్డులకు గానూ 41 చోట్ల కాంగ్రెస్ గెలవడం విశేషం. అయితే కరీంనగర్ కార్పొరేషన్‌లో మాత్రం బీజేపీ తన పట్టును నిలబెట్టుకుని సత్తా చాటింది. నిజామాబాద్ కార్పొరేషన్‌లో ఓటర్లు మిశ్రమ తీర్పు ఇవ్వడంతో అక్కడ హంగ్ ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా ఆ స్థానం కూడా కాంగ్రెస్ పార్టీ దక్కించుకునే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది.

**కాంగ్రెస్ గెలిచిన మున్సిపాలిటీలు**

నేరేడుచర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు,

2లో..

## సేవా తీర్థ్‌కు ప్రధాని

- సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రధాని కొత్త ఆఫీసు
- సేవా తీర్థ్‌గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం
- స్టార్టప్ ఇండియా 2.0ను ప్రారంభించిన మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధాన మంత్రి కార్యాలయం కొత్త భవనం 'సేవా తీర్థ్'ను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా తీర్థ్ నుంచి ప్రధాని కీలక నిర్ణయాలు ప్రకటించారు. అత్యవసర ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారికత, వ్యవసాయ మౌలిక వసతులు, ఇన్నోవేషన్ ఎకానమీకి సంబంధించిన ఫైళ్లపై ప్రధాని సంతకం చేశారు. స్టార్టప్ ఇండియా 2.0 పథకాలను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించిన మోదీ ఇందు కోసం రూ.10 వేల కోట్లతో భారీ కార్పస్ ఫండ్ ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. అలాగే, పీఎం రాహత్ పథకం, లక్‌పతి దీదీలను 6 కోట్లకు పెంచనున్నట్టు పేర్కొన్నారు, ప్రమాద బాధితులకు

2లో..

## మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

- పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి దక్కిన తీర్పుగా అభివర్ణన
- ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు ప్రకటన
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రజా ప్రభుత్వ పాలనకు, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి, ప్రపంచస్థాయి ప్రణాళికలతో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ తీర్పు ద్వారా ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలిపారని

2లో..



## కరీంనగర్‌లో బీజేపీది చారిత్రాత్మక విజయం

### - నెక్స్ట్ టార్గెట్ హైదరాబాదేనన్న బండి సంజయ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాషాయ జెండా రెపరెపలాడింది. తెలంగాణలో బిజెపి తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్ పైన కాషాయ జెండా ఎగురవేయడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన స్ఫూర్తితో హైదరాబాద్లో కూడా

2లో..

## విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు ఆంధ్రప్రదేశ్

### - అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ధీమా

- వైసీపీ విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు విడుదల చేస్తాం
- పీపీపీతోనే ప్రగతి.. పురోగతి అన్న సీఎం చంద్రబాబు
- 24 గంటల్లో ధాన్యం కొనుగోళ్లకు చెల్లింపులు జరుపుతున్నాం
- హెలిపాడ్ కోసం భూమి ఇవ్వలేదని వివాదంలోకి నెట్టేశారు
- ప్రతీ ఒక్కరి భూమికి భద్రత ఇచ్చేలా కార్యచరణ
- వాళ్ల పాపాల బురదను వేరే వారికి అంటిస్తారు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కీలక ప్రసంగం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న విధ్వంసాన్ని గుర్తు చేస్తూనే, కూటమి ప్రభుత్వం చేపట్టిన 20 నెలల అభివృద్ధి, సంక్షేమ ప్రస్థానాన్ని ఆయన వివరించారు. చట్టసభ అనేది ప్రజా దేవాలయమని, గతంలో దీనిని బూతుల అడ్డా గా మార్చారని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో తనకు జరిగిన అవమానాన్ని గుర్తు చేసుకుంటూ చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. నాడు తనలాగే ఎంతోమంది కన్నీళ్లు పెట్టుకున్నారని, వైసీపీ

2లో..

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం



- పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవని వ్యాఖ్య
- గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయని విమర్శ
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడి

**అమరావతి (ప్రశ్న న్యూస్)** పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి

2లో..

## బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు.. ప్రత్యామ్నాయం మేమే

### - మున్సిపల్ పలితాలపై కేటీఆర్ కీలక ప్రకటన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 2026 తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించిందని కేటీఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అధికార కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీకి దక్కిన నిజమైన విజయం కాదని, ఇది కేవలం అధికార బలంతో, పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని సాధించిన కృత్రిమ గెలుపు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు, మద్యాన్ని విచ్చలవిడిగా ప్రవహింపజేసిందని, కానీ ప్రజల మనసులను గెలవడంలో మాత్రం ఆ పార్టీ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

2లో..




## ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ

### - మున్సిపల్ ఎన్నికల్లో విజయంపై ప్రియాంక గాంధీ అభినందన

2లో..



## మంత్రి కాకపోతే.. ముఖ్యమంత్రి అవుతా

### - కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



- మంత్రి పదవి ఇస్తారా? లేకుంటే సీఎం సీటు లాక్కోవాలా?
- రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక ఎవరికి? రేవంత్‌కా? కాంగ్రెస్‌కా?
- మునుగోడు మీరు చూసుకోండి.. తెలంగాణ నేను చూసుకుంటా
- రాబోయే రోజుల్లో నాకు మంత్రి పదవి వస్తుందని ధీమా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మంచి ఫలితాలనే సాధించింది. ఈ విజయంతో సంబరాల ఊపులో ఉన్న టైంలోనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని లేకుంటే డైరెక్ట్‌గా సీఎం కుర్చీనే టార్గెట్ లాక్కుంటానని హెచ్చరించారు. ఇప్పుడే కాదు ఆయన గతంలో కూడా ఇలాంటి కామెంట్స్ చాలా చేశారు. తనను పార్టీలోకి తిరిగి తీసుకున్నప్పుడు మంత్రి పదవి ఆఫర్ చేశారని ఇప్పుడు అది కావాలంటూ చాలా కాలం నుంచి పార్టీ నాయకత్వంపై

2లో..

## వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది

### - వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడి

2లో..



## ఇరాన్ దిశగా కదులుతున్న అమెరికా సేనలు

### - ఏం జరగబోతోంది.?



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్న వేళ, ట్రంప్ ప్రభుత్వం తమ సైనిక శక్తిని ప్రదర్శిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌక అయిన

2లో..

ప్రజాప్రశ్న
హైదరాబాద్ శనివారం 14, ఫిబ్రవరి 2026

# పుర"పోరు"లో హస్తం హవా

చిట్యాల, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, కల్వకుర్తి, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర, అశ్వారావుపేట, ఇల్లెందు, ములుగు, యాదిగిరి గుట్ట, ఆలేరు.

### బీఆర్ఎస్ గెలిచిన మున్సిపాలిటీలు

గడ్డపోతారం, ఇంద్రేశం, అయిజ, తొర్రూర్, ఇబ్రహీంపట్నం, తిరుమలగిరి, ఆమన్‌గల్, సిరిసిల్ల, గజ్వేల్, చేర్యాల.

### ఫార్వర్డ్ బ్లాక్ గెలిచిన మున్సిపాలిటీలు

మహబూబ్‌నగర్ జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్' పార్టీ కైవసం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది.

### హంగ్ మున్సిపాలిటీలు

దేవరకద్ర, అలంపూర్, దేవరకొండ, ఆలియాబాద్, కోహీర్, కేసముద్రం, ఆసిఫాబాద్, అమరచింత, గద్వాల, క్యాతనపల్లి, జనగామ, జిన్నారం, నర్సాపూర్, జమ్మికుంట, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, బెల్లంపల్లి.

# సేవా తీర్థ్‌కు ప్రధాని

రూ.1.50 లక్షల వరకూ ఉచిత వైద్యం అందజేయనున్నట్టు చెప్పారు. వ్యవసాయ మౌలిక సుదుపాయాల నిధి రెట్టింపు చేస్తున్నట్టు మోదీ వెల్లడించారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు ప్రతిరూపమే సేవా తీర్థ్ అని అన్నారు. ఇది దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజరిక పోకడలకు తావులేదని, స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా బానిసత్వపు వాసనలు పోలేదని మోదీ వ్యాఖ్యానించారు. కాగా, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా రైసినా హిల్‌లో నిర్మించిన పీఎం ఆఫీసుకు 'సేవా తీర్థ' అనే పేరు పెట్టారు. ఇందులో ప్రధాని కార్యాలయం సేవా తీర్థ్, క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి ఆఫీసు ఏర్పాటుచేస్తున్నారు.ప్రధాని కార్యాలయంతో పాటు 8 మంత్రిత్వ శాఖల భవనాల్లో 3 ఇప్పటికే అందుబాటులోకి వచ్చి కార్యకలాపాలు మొదలయ్యాయి. గతంలో పీఎంవోకు ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ అనే పేరును సూచించారు. కానీ తర్వాత సేవకు పవిత్ర స్థలం అని అర్థం వచ్చేలా సేవా తీర్థ్ అని నామకరణం చేయాలని నిర్ణయించారు. ఇక, కొత్త ఆఫీసులో ప్రముఖులను కలిసేందుకు అత్యాధునిక వసతులతో గదులు నిర్మించారు. సాంకేతికంగా అన్ని సౌకర్యాలే కాదు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వీటిని నిర్మించారు. ఈ కార్యాలయానికి సమీపంలోనే ప్రధాని నివాసం కూడా నిర్మాణం చేస్తున్నారు. అది పూర్తయ్యాక 7, లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని నివాసం నుంచి ఆయన అక్కడికి మారతారు.

## మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

ఆయన శుక్రవారం పేర్కొన్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వెలువడిన ఫలితాల ప్రకారం, 116 మున్సిపాలిటీలకు గాను 66 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో 3 చోట్ల స్పష్టమైన మెజారిటీ సాధించగా, మరో కార్పొరేషన్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని మరో 37 మున్సిపాలిటీలలో కూడా పీఠాలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.ఈ చారిత్రక విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల అవిశ్రాంత శ్రమకు దక్కిన ఫలితమే ఈ విజయం. పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిలువుటద్దం. పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఈ గెలుపు తమ బాధ్యతను మరింత పెంచిందని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, పారదర్శక పాలనకు తాము పునరంకితం అవుతున్నామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీని, ప్రతి కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన సానుకూల తీర్పుగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

## కరీంనగర్‌లో బీజేపీది చారిత్రాత్మక విజయం

కాషాయం జండా ఎగురవేస్తాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బీజేపీ విజయం చారిత్రాత్మకమన్నారు. ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని నమ్మి బీజేపీకి మద్దతు ఇచ్చారని చెప్పారు. ఈ ఎన్నికలలో తమను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి కుట్రలు చేశాయని, డబ్బు పంపిణీ జరిగిందని, ఓటుకు ఏడు వేల రూపాయల చొప్పున ఇచ్చారని ఆరోపించారు. అయినా వాటిని ప్రజలు తిరస్కరించి బిజెపికి పట్టం కట్టారన్నారు. ఇదే సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పైన, అసదుద్దీన్ ఓవైసీ పైన కూడా బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఓవైసీ కళ్ళల్లో ఆనందం కోసమే జిహెచ్ఎంసి ముక్కలు చేశారని వచ్చే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో హైదరాబాద్ పైన కాషాయ జెండా ఎగురవేసి గట్టి దెబ్బ కొడతామన్నారు.హైదరాబాదులో రేవంత్ రెడ్డి చేసిన పని ఆయనకు మరణశాసనం కాబోతుందన్నారు. కాంగ్రెస్ తో సంసారం చేస్తూ బి ఆర్ ఎస్ కు కన్ను కొడుతున్న ఎంఐఎం చెంప చెళ్ళుమనిపించారని బండి సంజయ్ అన్నారు.

మొత్తం 66 డివిజన్లలో బీజేపీ బలమైన కార్యకర్తలకు టికెట్లు ఇచ్చి 33 స్థానాలు గెలుచుకుందని, మరికొన్ని తక్కువ తేడాతో కోల్పోయిందని వెల్లడించారు. ఇండిపెండెంట్లు కూడా తమకు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు కేటాయించిందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ స్ఫూర్తితో హైదరాబాద్‌లోనూ కాషాయ జెండా ఎగరేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ చేశారు.మోదీపై నమ్మకంతో గెలిపించిన కరీంనగర్ ప్రజలకు శిరస్సు వంచి వందనం చేస్తున్నా అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల విజయం తనకు పట్టరాని సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. ఈ విజయం మహాశక్తి అమ్మవారికి అంకితం చేస్తున్నానని బండి సంజయ్ చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకువెళతానని ఆయన అన్నారు. కరీంనగర్లో బీజేపీ విజయంతో కాషాయ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బండి సంజయ్ ను భుజం పైకి ఎత్తుకొని కాషాయ దళం ఊరేగింపు చేసింది.

# విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు ఆంధ్రప్రదేశ్

పాలన ఎంత అరాచకంగా సాగిందో ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఇటీవల తాము నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులు ప్రస్తుత సభ్యుల కంటే ఎంతో హుందాగా, చక్కగా ప్రసంగించారని కొనియాడారు. సభ గౌరవాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. ముఖ్యంగా పెన్షన్ల కోసం ఏడాదికి 34 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం మరేదీ లేదని ఆయన గర్వంగా ప్రకటించారు. తల్లికి వందనం పథకం కింద 10,700 కోట్ల రూపాయలు అందించామని, సంక్షేమంలో ప్రపంచంలోనే అతిపెద్ద డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ప్రోగ్రాం చేపడుతున్నామని వెల్లడించారు.

రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనలో ఆర్టీసీ పాత్రను అభినందిస్తూ, స్త్రీశక్తి పథకం ద్వారా సుమారు 443 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని చంద్రబాబు తెలిపారు. ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో మరో వెయ్యి ఏసీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయల ఆర్థిక సాయం వంటి పథకాల అమలును ఆయన వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం 29 వేల మంది రైతులు తమ 33 వేల ఎకరాల భూమిని ప్రభుత్వంపై నమ్మకంతో ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. వారికి పైసా కూడా ఇవ్వలేకపోయినప్పటికీ, భవిష్యత్తులో అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు. గత ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసినా, తమ ప్రభుత్వం పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసిందని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయని చంద్రబాబు స్పష్టం చేశారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు తమను గెలిపించారని, ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తామని ఆయన ప్రకటించారు. శ్వేతపత్రాల ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను ఇప్పటికే ప్రజల ముందు ఉంచామని సీఎం తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# మంత్రి కాకపోతే.. ముఖ్యమంత్రి అవుతా

ఒత్తిడి తీసుకొస్తున్నారు. అయినా ఆయన్ని ఎవరూ పిలిచి మాట్లాడటం లేదు. ఆయన కామెంట్స్ ఆగటం లేదు. ఇప్పుడు మరోసారి కామెంట్స్‌తో వార్తలకెక్కారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడు. అయితే ప్రతిపక్షంలో ఉన్న టైంలో ఆయన కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. తర్వాత అక్కడి నుంచి 2023 ఎన్నికల టైంలో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి పదవి హామీతోనే పార్టీలోకి తీసుకొచ్చినట్టు ఆయన చెప్పుకుంటున్నారు. ఆయన సోదరుడైన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రస్తుతం మంత్రిగా ఉన్నారు. అందుకే ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం రాజగోపాల్ రెడ్డికి మంత్రిపదవి ఇవ్వడం సాధ్యం కాదు. అయినా నాకు మంత్రి పదవి కావాల్సిందేనంటూ మొండికేస్తున్నారు.మంత్రి పదవి ఎలాగైనా సాధించుకోవాలని సమయం వచ్చినప్పుడల్లా ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వస్తున్నారు రాజగోపాల్ రెడ్డి. రేవంత్ రెడ్డి టార్గెట్‌గా బాణాలు సంధిస్తూనే ఉన్నారు. ఆయన మాటలను ఎవరూ సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఒకట్రెండు సార్లు పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలిచి మాట్లాడింది. కానీ వాటిని పట్టించుకోవడం లేదు. అందుకే రోజు రోజుకు ఆయన విమర్శల డోసు పెరుగుతూనే ఉంది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి మరోసారి మంత్రి పదవి అంశాన్ని ప్రస్తావించారు. పార్టీలోకి తీసుకొని వచ్చినప్పుడు తనకు ఇచ్చిన మాట ప్రకారం మంత్రిపదవి ఇవ్వాలని రాజగోపాల్ డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే డైరెక్ట్‌గా సీఎం అవుతానంటూ హెచ్చరించారు. ఇకపై పదవి కావాలని అడుక్కోవడం ఉండదని నేరుగా సమయం వచ్చినప్పుడు సీఎం సీట్లో కూర్చోవడమే ఉంటుందని హెచ్చరించారు. కచ్చితంగా తనకు మంచి పదవి వస్తుందని కూడా నమ్మకం వ్యక్తం చేశారు. ఇలా మున్సిపల్ ఎన్నికల ఫలితాల రోజున ఇలాంటి అసంతృప్తి స్వరం వినిపించడంపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం కూడా సీరియస్‌గా ఉంటోంది.పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటాను అంటూ గతంలో రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై కూడా ఇలానే రాజగోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. ఇది కాంగ్రెస్ రూల్స్‌కు విరుద్ధమని పార్టీని వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చే ప్రయత్నాలు ఉన్నాయని ఎక్స్ వేదికగా విమర్శనాస్త్రాలు సంధించారు. గత ఆగస్టులో జరిగిన మంత్రివర్గ విస్తరణ టైంలో కూడా విమర్శలు చేశారు. ఆస్తులు అమ్మి పార్టీని గెలిపిస్తే తనను మోసం చేశారని మండిపడ్డారు. తనతోపాటు వచ్చిన వారికి మంత్రిపదవులు ఇచ్చారని తనను మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటేనే రాజగోపాల్ రెడ్డికి పడటం లేదు. ఆయన వేర్వేరు పార్టీల నుంచి వచ్చిన వ్యక్తిని నేరుగా సీఎం సీటులో కూర్చోబెట్టడాన్ని తప్పుపడుతున్నారు. అందుకే సమయం వచ్చినప్పుడల్లా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటుంది రేవంతే అనే భావనలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. అధిష్ఠానం వద్ద ఏదో ఒకటి చెప్పి ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారనే ఆలోచనలో ఉన్నారు. అందుకే సందర్భం ఏదైనా సరే రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే నీ కుర్చీ లాక్కుంటా అంటూ రేవంత్ రెడ్డికే పరోక్షంగా సవాల్ చేస్తున్నారు.రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తలనొప్పిగా మారుతోంది. ఓవైపు రాజగోపాల్ రెడ్డి, మరోవైపు జీవన్ రెడ్డి, ఇంకో వైపు జగ్గారెడ్డి లాంటి వాళ్లతో సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటి విమర్శలు ప్రత్యర్థులకు ఆయుధాలుగా మారతాయని రాష్ట్ర నాయకత్వం ఎన్ని రకాలుగా చెబుతున్నా వీళ్లు మాత్రం తమ పంథం వీడటం లేదు. సోదరుడు వెంకట్‌రెడ్డి కేబినెట్‌లో ఉండగానే రాజగోపాల్ రెడ్డికి పదవి ఎలా లభిస్తుందని పార్టీలోని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు. స్కూల్ పిల్లాడి మాదిరిగా మారం చేస్తున్నారని అంటున్నారు.

## తిరుమలలో అపచారాలకు
# నాటి పాలక మండలే కారణం

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం," అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు ఆంధ్రప్రదేశ్

### బీఆర్ఎస్ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదు!

మున్సిపల్ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ కేటీఆర్ కొన్ని కీలక గణాంకాలను వెల్లడించారు. మొత్తం 2,581 మున్సిపల్ వార్డులలో బీఆర్ఎస్ సుమారు 750 వార్డులను గెలుచుకుందని, ఇది దాదాపు 30 శాతానికి పైగా సీట్లని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ 40 శాతానికి పైగా ఓటు బ్యాంకును నిలబెట్టుకుందని, దీనిని బట్టి క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలం తగ్గలేదని స్పష్టం చేశారు. మా విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయి అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్‌లను నిలువరించే ఏకైక శక్తి

కేంద్రంలో బీజేపీని, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కోగలిగే శక్తి కేవలం బీఆర్ఎస్ పార్టీకే ఉందని కేటీఆర్ అన్నారు. సింగరేణి ప్రాంతంలో బీజేపీని అడ్డుకోవడానికి తాము సీపీఐతో కలిసి పనిచేసిన చేస్తామని ఆయన ప్రస్తావించారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో సీపీఐకి షరతుల్లేకుండా మద్దతిస్తామన్నారు. సింగరేణిని ప్రైవేటీకరణ వైపు నెడుతున్న బీజేపీకి , దానికి సహకరిస్తున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల ఫలితాలు ఒక హెచ్చరిక అని అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై ఆధారాలు చూపినా, సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ ఎందుకు కాపాడుతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

### జీహెచ్ఎంసీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలే టార్గెట్

ఈ మున్సిపల్ ఫలితాలను పునాదిగా చేసుకుని రాబోయే జీహెచ్ఎంసీ , ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సమరోత్సాహంతో వెళ్తామని కేటీఆర్ ప్రకటించారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో అధికార పార్టీ చేసే ప్రలోభాలను అడ్డుకుంటామని, అక్కడ ఏం జరుగుతుందో వేచి చూడాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితుల్లో కూడా సైనికుల్లా పోరాడిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు , సోషల్ మీడియా వారియర్స్ కి కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, మరింత ఉత్సాహంతో ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.

## ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన వేళ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ భారీ విజయం సాధించడంపై వారి మధ్య చర్చ జరిగింది. అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గెలుపుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పందించారు. రెండున్నరేళ్ల ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం ఆదరణగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా శ్రమించారని ప్రశంసించారు.

## ఇరాన్ దిశగా కదులుతున్న అమెరికా సేనలు

యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్. ఫోర్డ్‌ను కరేబియన్ సముద్రం నుంచి మధ్యప్రాచ్యం వైపు తరలిస్తోంది. ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని మరింత పెంచేందుకే ఈ చర్య తీసుకున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇరాన్‌తో అణు కార్యక్రమంపై చర్చలు విఫలమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు కొలిక్కి రాకపోతే దాడులకు దిగేందుకైనా సిద్ధమేనని అమెరికా సంకేతాలిస్తున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఇప్పటికే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక సమూహం మోహరించి ఉంది. ఇప్పుడు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరనుండటంతో ఆ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు శక్తివంతమైన విమాన వాహక నౌకలు అందుబాటులో ఉంటాయి.న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, కరేబియన్‌లో ఉన్న జెరాల్డ్ ఫోర్డ్ స్ట్రైక్ గ్రూప్... అట్లాంటిక్ మహాసముద్రం, మధ్యధరా సముద్రం మీదుగా పర్షియన్ గల్ఫ్ వైపు పయనిస్తోంది. ఈ నౌకతో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ. పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ గ్రావియాన్స్, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ వంటి అత్యాధునిక డిస్ట్రాయర్లు కూడా ఈ బృందంలో ఉన్నాయి. ఈ విమానవాహక నౌక మే నెల ఆరంభం వరకు మధ్యప్రాచ్యంలోనే ఉండే అవకాశం ఉందని, దీంతో దీని మోహరింపు కాలం 10 నెలలకు పొడిగించవచ్చని తెలుస్తోంది. గతంలో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించేందుకు అమెరికా చేపట్టిన సైనిక చర్యలో జెరాల్డ్ ఫోర్డ్ నుంచే యుద్ధ విమానాలు పాల్గొన్నాయని నివేదికలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని తీవ్రతరం చేసేందుకే అమెరికా ఈ చర్య తీసుకుందని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ యుద్ధ నౌక తరలింపు పశ్చిమాసియాలో కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## వాకౌట్ చేయడం వైసీపీకి
# ఫ్యాషన్‌గా మారింది

అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే వీటిపై చర్చించేందుకు రావాలని, తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని హితవు పలికారు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని అన్నారు.దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారని, 2020- 2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే ఎంటీఎఫ్ ఎరియర్లు సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారని, ప్రభుత్వం మారే సమయంలోనూ రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదని అన్నారు. తాను ఈ విషయాలను పూర్తి ఆధారాలతో చెబుతున్నానని లోకేశ్ అన్నారు. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు తనకు హక్కు ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ, వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు.

### వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం

వైసీపీ వాకౌట్ చేయడంపై నారా లోకేశ్ స్పందించారు. "నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్దాలు చెప్పి బయటకు వెళుతున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70 వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు, బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళతారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు" అని ఎద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఉంటే వైసీపీ మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నామని అన్నారు. సమస్యలు లేవని మేం చెప్పడం లేదన్నారు. వాటిని వినడానికి అలాగే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పరదాలు కట్టుకుని తాము తిరగడం లేదని మంత్రి లోకేశ్ అన్నారు. ఇప్పుడు అసెంబ్లీకి ముఖ్యమంత్రి వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారని, గత ముఖ్యమంత్రి మాత్రం రోడ్లపై 3వేల మంది పోలీసులను పెట్టేవారని ఎద్దేవా చేశారు. నాడు యుద్ధవాతావరణం ఉండేదని అన్నారు. ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా, హాయిగా తిరగగలుగుతున్నారని, ఇదీ తమ చిత్తశుద్ధి అన్నారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, విపక్ష నేతను పిలిపించాలని అన్నారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారని విమర్శించారు. ప్రశ్నించే హక్కు తనకు ఉందని, వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి
# అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

### దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం దేశవ్యాప్తంగా విశిష్ట స్థానం కలిగిన శైవక్షేత్రమని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ చేయడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై మంత్రికి వివరాలు అందజేశారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, కలెక్టర్ రాజకుమారి గణియా, స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ వినతులు పరిష్కారంలో
# అధికారులు బాధ్యత వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ వెల్లడి**

**అల్లూరి జిల్లా (పాడేరు).**ఐటిడిఏ మీటింగ్ హాలులో శుక్రవారం ఉదయం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో భాగంగా అధికారులను ఉద్దేశించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పలు చూచనలు చేసారు.పి జి ఆర్ ఎస్ వినతుల పరిస్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి. వినతులు బి యాండ్ ఎస్.ఎల్.ఎ.(సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ టైమ్ లైన్)కి వెళ్లడానికి వీల్లేదు. ఆలా లేకుండా చూసుకోవాలని.వివిధ శాఖల, విభాగంలో అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడాలి.లేకుంటే చర్యలు తప్పదని అన్నారు. శాఖలలో ఎక్కువ పెండింగ్ ఉన్న అర్జీలు అధికారులు వెంటనే పరిస్కార దిశ గా ఆలోచన చెయ్యాలి.అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రజా వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తున్న, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, సిబ్బంది పైన టీపీవో-6 కి ఛార్జ్ మెమోకు అర్హులవుతారని అన్నారు.అర్జీదారుతో మాట్లాడి ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే ఎంపీడీవోస్ మండల తాసిల్దార్స్ పరిష్కరించలి. కలెక్టరేట్ వరకు రాకుండా క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం చూపాలని చెప్పారుప్రొసీజరల్ లాప్స్ లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జేసీ ఇన్చార్జి, ఐటీ డిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా,అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్,డీఆర్వో అంబేద్కర్,ఇంచార్జి ఆర్డిఓ, స్పెషల్ డ్యూటీ కలెక్టర్, లోకేశ్వరరావు హాజరైన వివిధ శాఖల అధికారులు, సింబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ నెలలో సహేరి సద్వినియోగం చేసుకోండి : పస్పిల్ మున్నా



**ఆత్మకూరు** ఈనెల 18 వ తేదీ నుంచి ముస్లిం పవిత్ర రంజాన్ మాసం మొదలవుతుందని ఆత్మకూర్ పట్టణ ముస్లిం సోదరుల "సహేరి" (తెల్లవారుజామున తినే భోజనం) సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయం లో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ తరపున నిర్వహించే తెల్లవారుజామున (సహేరి) కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. షాబుద్దీన్ మాట్లాడుతూ ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ వారు అల్లాహ్ సన్నిధిలో ఇప్పటికీ ఉచితంగా 9 సంవత్సరాలు సహేరి ఏర్పాటు చేశారని పదవ సంవత్సర సహేరి ఏర్పాటు కార్యక్రమానికి తను రావడం చాల ఆనందంగా ఉందని తెలిపారు. ఉపవాస దీక్షల వల్ల అల్లాహ్ సన్నిధిలో స్వర్గం పొందుతారని ప్రతిఒక్కరూ ఈ యొక్క నెలలో దానధర్మాలు చెయ్యాలని బీదవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ ఉపవాసం ఉండే వాళ్ళు తప్పకుండా తమ ఇంటి దగ్గరికి రావాలని అలాగే ఇంట్లో ఉండే వారి కోసం ఉచితంగా పార్సిల్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.వివరాలకు 8522022080 నెంబర్ కి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి ఆసిఫ్ బేగ్, ఖాజా హుస్సేన్,పాన్ మహమ్మద్,నాయబ్.సయ్యద్ అసదుల్లా,ఖాదర్ వలి పాల్గొన్నారు

## మహాశివరాత్రి ఉత్సవాలకు
# పటిష్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ (నెం : 08562 - 246344) ఏర్పాటు :**

**- కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**బద్వేలు** మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల సందర్బంగా జిల్లాలోని అన్ని ప్రధాన శైవక్షేత్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరవుతారని, తరలివచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు, భద్రతా ఏర్పాట్లను కల్పిస్తూ.. పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాలు, ఊరేగింపు తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం.. దేవాదాయ, రెవెన్యూ, పోలీసు శాఖల ద్వారా అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టిందనన్నారు.× జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ (నెం : 08562 - 246344) ఏర్పాటు : శైవ క్షేత్రాలకు వచ్చే భక్తులకు సమాచార, సహాయం నిమిత్తం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 21 మంది సిబ్బంది తో 3 షిఫ్టుల్లో 24/7 విధులను కేటాయించడం జరిగిందని ఈ నెల 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 14-02-2026 తేదీ నుండి 16-02-2026 తేదీ వరకు.. 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బోధి పాఠశాలలో మహాశివరాత్రి ప్రీ సెలబ్రేషన్స్ వేడుకలు

**పిడుగురాళ్ల,** పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో శుక్రవారం మహా శివరాత్రి ప్రీ సెలెబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా చిన్నపిల్లలు శివ, కుటుంబ వేషధారణలో దర్శనమిచ్చి అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. వారి వేషధారణ ఎంతో అందంగా ఉండి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అదేవిధంగా అనేక మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు భక్తి గీతాలు, నృత్యాలు, స్కిట్లు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ప్రతి కార్యక్రమం భక్తి భావాన్ని ప్రతిబింబిస్తూ పండుగ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెలియజేసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను అభినందించారు. కరెస్పాండంట్ మహా శివరాత్రి పండుగ విశిష్టతను వివరించి, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సూచించారు.అలాగే అనేక మంది తల్లిదండ్రులు విచ్చేసి కార్యక్రమాలను తిలకించి, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. వారి హాజరు వేడుకలకు మరింత శోభను చేకూర్చింది. మొత్తం మీద ఈ వేడుకలు భక్తి, ఆనందం, ఉత్సాహాలతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

# అవినీతి అక్రమాలకు కొమ్ముకాస్తున్న రెరా

**రెరా వ్యవస్థ పనితీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి**

**నిబంధనలు ఉల్లంఘించిన బిల్డర్లకు రెరా మద్దతు**

**డిఫాల్ట్ బిల్డర్లపై మెతక వైఖరి, చర్యలు శూన్యం**




హైదరాబాద్(ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతను తీసుకురావడానికి ఏర్పాటు చేసిన రెరా అథారిటీల తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన ఈ సంస్థలు, క్షేత్రస్థాయిలో మాత్రం బిల్డర్ల ప్రయోజనాలకే కొమ్ముకాస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సామాన్య ప్రజలు తమ జీవితకాల పొదుపును ఇళ్ల కోసం ఖర్చు పెడుతుంటే, వారికి రావాల్సిన న్యాయమైన హక్కులను అందించడంలో రెరా పూర్తిగా విఫలమవుతోందని కోర్టు పేర్కొంది.ప్రస్తుత వ్యవస్థలో రెరా కేవలం ఒక పోస్ట్ ఆఫీస్ లాగా మారిపోయిందని, బిల్డర్లు నిబంధనలను ఉల్లంఘిస్తున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్రాజెక్టుల జాప్యం, నిధుల మళ్లింపు వంటి అంశాల్లో బిల్డర్లకు అనుకూలంగా వ్యవహరించడం వల్ల కొనుగోలుదారులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని గుర్తుచేసింది. డిఫాల్ట్ అయిన బిల్డర్ల పట్ల మెతక వైఖరి ప్రదర్శించడం వల్ల రియల్ ఎస్టేట్ చట్టం యొక్క అసలు ఉద్దేశమే దెబ్బతింటోందని సుప్రీంకోర్టు హెచ్చరించింది.రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఉన్న లోపాలను సరిదిద్దాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. అథారిటీలు జారీ చేసే ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అవి అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత కూడా రెరా పైనే ఉందని స్పష్టం చేసింది. రికవరీ వారెంట్లు జారీ చేసినా, బిల్డర్ల నుండి డబ్బు వసూలు చేయడంలో అధికారులు చూపుతున్న జాప్యాన్ని కోర్టు తప్పుపట్టింది.రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయత పెరగాలంటే రెరా సంస్థలు మరింత బాధ్యతాయుతంగా, పక్షపాతం లేకుండా పనిచేయాలని సుప్రీంకోర్టు సూచించింది. వినియోగదారుల హక్కులకు భంగం కలిగించే ఏ చర్యలనైనా ఉపేక్షించబోమని, అన్ని రాష్ట్రాల రెరా అథారిటీలు తమ పనితీరును సమీక్షించుకోవాలని ఆదేశించింది.

## మత్స్యగుండం శివరాత్రి జాతర మహోత్సవాన్ని
# జయప్రదం చేయండి

**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్ట చర్యలు.**

**- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచనల**

**- ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా**



**అల్లూరి జిల్లా (పాడేరు) ఫిబ్రవరి 13:** అల్లూరి జిల్లా, హుకుంపేట మండలం, మఠం గ్రామంలో వెలసిన మత్స్యగుండం శైవ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా, ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్ట చర్యలు చేపడుతున్నామని, ఈ ఉత్సవం నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కలిసి పని చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏప్రాజెక్ట్ అధికారి, తిరుమణి శ్రీపూజా ఆదేశించారు.శుక్రవారం ఉదయం ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించి, ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్,ప్రజా ప్రతినిధులు, పాడేరు ఆర్డిఒ, డీఎల్పిఒ వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో ఆమె జాతర ఏర్పాట్లపై కీలక అంశాలపై చర్చలు జరిపారు.ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు జాతఈ మహోత్సవానికిభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, స్త్రీల స్థానగదులు ఏర్పాటు, మరియు రోడ్డు మరమ్మతులు, వినియోగం, విషయంలో రాజీ పడకూడదని ఆయా శాఖలను ఆదేశించారు.రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, ఫైర్, విద్యుత్, రోడ్లు మరియు భవనాల శాఖలు పరస్పర సహకారంతో జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్డిఒ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు, డీఎల్పిఒ, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, హుకుంపేట సీఐ, ఎస్ఐ , తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్డబ్ల్యూఎస్ , ఎక్సైజ్, ఫైర్, ఆర్టిసి, అధికారులు ఆలయ కమిటీసభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర ముఖద్వారం ధ్వంసం ఘటనపై చర్యలు తీసుకోండి

**- జాతీయ మానవ హక్కుల కమిషన్**

**- నాలుగు వారాలలో నివేదిక కోరుతూ ఆదేశాలు జారీ**

బాపట్ల జిల్లాలో ఈపూరుపాలెం స్ట్రైట్ కట్ బాపట్ల?చీరాల సరిహద్దు సముద్రతీరంలో కలిసే ప్రదేశంలో ఏర్పడిన సహజ సముద్ర ముఖద్వారం (మొగ/పోగరు) మరియు దానికి ఆనుకుని ఉన్న ఇసుక రక్షణ దిబ్బలు (సాండ్ డ్యూన్స్) ను శ్రీ భ్రమర ఇన్‌ఫ్రా సంస్థ, దాని యజమాని గల్లా రామచంద్రరావు, అలాగే గతంలో భాగస్వాములుగా వ్యవహరించిన బుర్ల వెంకటరావు, పద్మావతి ధ్వంసం చేసిన విషయాన్ని అత్యంత ప్రమాదకరంగా భావించి సదరు వ్యక్తులపై పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 లోని సెక్షన్ 5, 10 మరియు 19 ప్రకారం తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు ప్రారంభించవలసిందిగా కోరుతూ, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ంఖఅజిఓం) పరిధిలోని అప్పటి జిల్లా స్థాయి కమిటీ (ఆఒఅ) అధికారులపై, అలాగే రెవెన్యూ, పంచాయతీ రాజ్, సాగునీటి, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, మత్స్య శాఖల అధికారుల బాధ్యతారాహిత్యం లేదా కుమ్మక్కు కావడం ద్వారా జరిగిన ఉల్లంఘనలకు సహకరించినందుకు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు ఒక కిలోమీటర్‌కు పైగా విస్తరించిన ధ్వంసమైన సముద్ర ముఖద్వారం మరియు ఇసుక రక్షణ దిబ్బలను, అఖీజి మార్గదర్శకాలు మరియు పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం, వాటి అసలు పర్యావరణ స్థితికి పునరుద్ధరించవలసిందిగా, ఇది సముద్ర పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధి రక్షణకు అత్యంత అవసరంగా భావించి జాతీయ మానవ హక్కుల కమిషన్, న్యూ ఢిల్లీ వారికి సత్వరమే జోక్యం చేసుకోవాలని బాపట్ల జిల్లా వేటపాలెం నివాసి అయిన జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి దాఖలు చేసిన ఫిర్యాదుపై ఎన్.హెచ్.ఆర్.సి గురువారం స్పందించింది. బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఈమెయిల్ ద్వారా ఉత్తర్వులు జారీఈమేరకు బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీచేసింది.

సదరు ఫిర్యాదుపై 4 వారాలలోగా తగిన చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఆదేశించింది. ఎన్.హెచ్.ఆర్.సి కార్యాలయం న్యాయవిభాగం సెక్షన్ ఆఫీసర్ పంకజ్ కుమార్ కయెన్ గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఈమెయిల్ ద్వారా ఉత్తర్వులు జారీచేశారు.ఈ సమస్యపై స్థానిక మత్స్యకారులు, వివిధ ప్రజా సంఘాలు, న్యాయవాదులు పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికీ రాజకీయ వత్తిళ్ళ కారణంగా ఈ సమస్య సద్దుమనిగిపోయింది.

# కోటపాడులో వీధి వీధినా విద్యుత్ కాంతులు

**శిరివెళ్ల** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వీధీవీధినా విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప తెలియజేశారు.శుక్రవారం గ్రామంలోని పలు వీదులు విద్యుత్ స్తంభాలు పర్యవేక్షించి ఎల్ ఇ డి బల్బులను అమర్చినట్లు సర్పంచ్ . మరియు గ్రామ నాయకులువంకధార సుబ్బాసత్యనారాయణ. తెలియజేశారు.

గ్రామంలో సుమారు 20 కి పైగా స్తంభాలకు విద్యుత్ బల్బులు మరమ్మత్తులకు గురి కావడంతో వాటి స్థానంలో నూతన ఎల్ ఇ డి బల్బులను అమర్చమన్నారు.కొన్ని విద్యుత్ స్తంభాలకు తీగలు పని చేయకపోవడం వల్ల నూతన విద్యుత్ బంతి కేబుల్ తీగలు అమర్చినట్లు డి హుసేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని కోటపాడు గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు విద్యుత్ కాంతులకు కృషి చేసినట్లు సర్పంచ్ . గ్రామపంచాయతీ సెక్రెటరీ. మనోహర్ తెలియజేశారు.





# ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

## -నీలోజిపల్లిలో అవగాహన కార్యక్రమం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో శుక్రవారం ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు--2026 సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్పెషల్ సర్వీస్ బ్యాంకు అయిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కొదురుపాక శాఖ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేములవాడ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు గ్రామస్తులకు పొదుపు ప్రాముఖ్యత, డిజిటల్ లావాదేవీల భద్రత, రుణాల వినియోగం, సైబర్ మోసాల నివారణపై వివరించారు. చిన్న మొత్తాలైనా క్రమం తప్పకుండా పొదుపు చేయడం ద్వారా ఆర్థిక భద్రత సాధ్యమని సూచించారు. అలాగే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా వచ్చే ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఆర్థిక అక్షరాస్యతతోనే కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, మాజీ వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న,బ్యాంకు అధికారులు,సిబ్బంది, గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసిల్లలో గులాబీ జయకేతనం

## - 27 వార్డులు బీఆర్ఎస్ ఖాతాలో

**- ప్రజా తీర్పు బీఆర్ఎస్ పక్షాన - సిరిసిల్లలో జాతీయ పార్టీల వెనుకంజ**

**- కేటీఆర్ మార్గదర్శనంతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం**

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు మార్గదర్శనంతో సిరిసిల్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించిందని, మొత్తం 39 వార్డుల్లో 27 వార్డులను కైవసం చేసుకుని మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకుందని బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగిరిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని పొందడంలో విఫలమయ్యాయని, వారు చేసిన కుట్రలు ఫలించలేదని విమర్శించారు.రెండో స్థానం కోసం రెండు జాతీయ పార్టీలు పోటీ పడాల్సిన పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ (చేయి గుర్తు), బీజేపీ (పువ్వు గుర్తు) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాయని అనుముల భాస్కర్ వ్యాఖ్యానించారు.

# ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి: బోసాని పవన్ కుమార్

**ప్రజా సమస్యలను తీర్చడంలో, అభివృద్ధి కార్యక్రమంలో తనకు సాటి ఎవరూ లేరు**



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు బోసాని పవన్ కుమార్ అన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం లక్ష్యంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రామంతాపూర్ చెరువు సుందరీకరణ కోసం19 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం అభినందనీయమని,ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా రామంతాపూర్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణతో పాటు విహారానికి అనుకూల వాతావరణం కలుగుతుందని, ప్రజల ఆకాంక్షలను గుర్తించి, వాటిని కార్యరూపం దాల్చేలా చేసిన బండారి లక్ష్మారెడ్డి ప్రశంసనీయమని,ఈ సందర్భంగా మరోసారి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని భవిష్యత్తులో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని బోసాన్ పవన్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, గణేష్ యాదవ్, దినేష్, ఆనంద్ యాదవ్, పాండు పిఎన్ఆర్ సంతోష్, ఆకాష్, సతీష్, సునీల్, రఘు మహేష్, పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా బందోబస్తు.

## ఐజి గోపీనాథ్ జట్టి



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) రేంజ్ పరిధిలో గల అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలతో గురువారం రేంజ్ ఐజి గోపీనాథ్ జట్టి మహాశివరాత్రి సందర్భంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా అన్ని శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయా జిల్లాల ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని డ్రోన్ కెమెరాలను ఉపయోగించి క్యూలైన్లో, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఎమర్జెన్సీ ఎగ్జిట్ పార్కింగ్లను గుర్తించి తగు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. క్యూలైన్ల వద్ద భారీకేళ్ళు ఏర్పాటు చేస్తూ వృద్ధులు, స్త్రీలు, పిల్లలు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఒరిస్సా నుంచి గంజాయి అక్రమ రవాణా, సైబర్ నేరాలు, సోషల్ మీడియా నేరాలు మీద చర్చించారు. అలాంటి నేరాలపై ఉక్కు పాదం మోపాలని ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి



తార్నాక(ప్రశ్న న్యూస్) డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వివేక్ పిలుపునిచ్చారు. ఈ నెల 15న సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం మరియు లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లో 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వివేక్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని సూచించారు. మత్తుకు అలవాటు పడి గంజాయి సేవించి యువత జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. గ్రామాలు, పట్టణాల్లో మాదకద్రవ్యాల విషయాల్లో అన్నివర్గాలు కఠినంగా వ్యవహరిం చాలని, యువతను వాటికి దూరంగా ఉంచాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. లంబాడీల ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తండాల్లో మద్యం వద్దు – విజ్ఞానం ముద్దు అనే నినాదం తో సంత్ సేవలాల్ జయంతి సందర్భంగా రన్ నిర్వహించామన్నారు. ప్రభుత్వాలు డ్రగ్స్ ను నిషే ధం విధించినట్లుగా సంపూర్ణ మద్యపానం నిషేధించినపుడే సేవా లాల్ ఆశయాలు నెరవేరుతుందన్నారు.తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం అధ్యక్షుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ చూపిన శాంతి మార్గం అంబేద్కర్ అందించిన విద్యా సంకల్పం మనకు మార్గదర్శకాలు అని అన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచినపుడే సమాజం అభివృద్ధి జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి విద్యార్థి ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు రాజేష్ చౌహాన్, పలు విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చారిత్రక చిహ్నం కొండవీటి కోట అభివృద్ధికి స్వదేశ దర్శన్ 2.0 కింద త్వరితగతిన నిధులు మంజూరు చేయాలి

**-కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ కు నరసరావుపేట ఎంపీ లావు కృష్ణ దేవరాయలు విన్నపం**



పల్నాడు (ప్రశ్న న్యూస్) చిలకలూరిపేట నియోజకవర్గంలోని చారిత్రక, సంస్కృతి వైభవానికి ప్రతీకగా, పర్యటకానికి అత్యంత వీలుగా ఉన్న కొండవీటి కోట వారసత్వ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ పథకం స్వదేశ దర్శన్ స్కీమ్ 2.0 కింద త్వరితగతిన నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేపట్టాలని ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు కృష్ణ దేవరాయలు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను ఆమోదించి, స్వదేశ దర్శన్ 2.0 కింద కేంద్రానికి ప్రతిపాదనను పంపిందని, ఈ ప్రాజెక్టు సుమారు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో దశలవారీగా అమలు చేయడానికి రూపుదిద్దుకుందని వివరిస్తూ.. మంత్రికి వినతి పత్రాన్ని అందించారు. కొండవీడు కోట 14వ శతాబ్దానికి చెందిన ప్రాచీన చారిత్రక స్మారక కట్టడమని, రెడ్డి రాజవంశపు మాజీ రాజధాని అని, కోట పునరుద్ధరణ, తగిన సంరక్షణ చర్యలు, సందర్శకుల సౌకర్యాలు, వివరణాత్మక కేంద్రాలు, సమగ్ర పర్యాటక మౌలిక వసతులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.ప్రాజెక్టు అమలు ద్వారా కోట వారసత్వ సంరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని వివరిస్తూ.. పల్నాడు జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చే కీలక కార్యక్రమంగా నిలుస్తుందని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

# హెరిటేజ్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైసీపీ

**స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ పి.కుటుంబరావు**




మంగళగిరి (ప్రశ్న న్యూస్) హెరిటేజ్ ఫుడ్స్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధాలు, కల్పిత కథలతో కూడినవేనని స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ పి. కుటుంబరావు తీవ్రంగా ఖండించారు.

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక పత్రికలో ప్రచురించిన కథనం పూర్తిగా ఫిక్షన్ రైటింగ్ తప్ప వాస్తవాలు ఏమీ లేవని విమర్శించారు. ప్రజలు చదివేది నిజమా కాదా అన్న కనీస బాధ్యత లేకుండా వార్తలు వండివార్చడం బాధాకరమన్నారు.. హెరిటేజ్ సంస్థ తన చరిత్రలో ఎప్పుడూ ఏ ప్రభుత్వానికి, ఏ దేవాలయానికి లేదా ఏ ఇతర కంపెనీకి నెయ్యిని సప్లై చేయలేదు. హెరిటేజ్ కేవలం తన సొంత బ్రాండ్ పేరుతో నేరుగా మార్కెట్లో వినియోగదారులకు మాత్రమే నెయ్యిని అమ్ముతుంది. లేని సప్లైని ఉన్నట్టుగా చూపించడం సాక్షి పత్రిక విజ్ఞతకే వదిలేస్తున్నాం. హెరిటేజ్ వెబ్‌సైట్ నుండి ఒక ఫోటోను తీసుకుని, అందులో ఒక కాలమ్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించి (ఎడిట్ చేసి) సాక్షి ప్రచురించింది. ఇందాపూర్ డైరీ అనేది హెరిటేజ్ సంస్థకు కేవలం ఒక 'కో-మాన్యుఫ్యాక్చరింగ్' లొకేషన్ మాత్రమే. అక్కడ కేవలం స్కిమ్డ్ మిల్క్ పౌడర్, చీజ్, పన్నీర్ వంటివి మాత్రమే తయారవుతాయి.

అక్కడ నెయ్యి తయారీ అసలు జరగదు. ఈ నిజాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. హెరిటేజ్‌కు 22 యూనిట్లు ఉన్నాయని సాక్షి రాసింది, కానీ వాస్తవానికి ఉన్నవి 15 సొంత యూనిట్లు మాత్రమే. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడులో విస్తరించి ఉన్నాయి. వీటి వివరాలన్నీ సంస్థ వెబ్‌సైట్‌లో అత్యంత పారదర్శకంగా ఉన్నాయి. ఇందాపూర్ డైరీ (సోనాయ) అనేది దేశంలోనే అతిపెద్ద డైరీలలో ఒకటి. ఆసియాలోనే అతిపెద్ద స్ప్రే డ్రయర్ ప్లాంట్ వీరి సొంతం. బ్రిటానియా, హిందుస్థాన్ యూనిలివర్, పతంజలి వంటి అంతర్జాతీయ కంపెనీలే వీరి కస్టమర్లు. ఇలాంటి దిగ్గజ సంస్థను తక్కువ చేసి చూపుతూ సిండికేట్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం.

# సంక్షేమం- అభివృద్ధి సమతూకం

**20 నెలల్లో ఎంతో చేశాం..భవిష్యత్తులో మరింత చేస్తాం**

**రూ. లక్ష కోట్లతో ఉద్యాన హబ్ గా రాయలసీమ అభివృద్ధి**

**గాడిలో విద్యుత్ వ్యవస్థ -తొలిసారిగా విద్యుత్ ఛార్జీల ట్రూడౌన్**


**జనాభా నిర్వహణ కోసం ఈ సెషన్ లోనే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ**

**నల్లమల సాగర్ పై తెలంగాణ అభ్యంతరాలు ఎందుకు**

**ఫ్యాక్షన్ మనస్తత్వంతోనే హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు**

**గత పాలనలో జరిగిన మద్యం స్కాంను సుప్రీం కోర్టు కూడా తప్పు పట్టింది**

**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



అమరావతి,(ప్రశ్న న్యూస్ )కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమం- అభివృద్ధి సమతూకంగా సుపరిపాలన ప్రజలకు అందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల్లో వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతో పాటు అభివృద్ధి బాట పట్టించామని వెల్లడించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా అసెంబ్లీలో శుక్రవారం చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. గత 20 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత ప్రభుత్వ పాలన వల్ల కలిగిన ఇబ్బందులను ఎలా అధిగమించింది వెల్లడించారు. నాటి ప్రభుత్వం చేసిన దురాగతాలను ఎండగట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమాన్ని అడ్డుకునేలా కొందరు కుట్రలు పన్నుతున్నారని సీఎం చంద్రబాబు శాసన సభలో అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ గత పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పని చేశాయి. గత ప్రభుత్వ హయాంలో పాలకులు అసెంబ్లీలో అవమానించిన తీరుకు కన్నీళ్లు పెట్టుకున్నాను. 2019-24 మధ్య నాలాగే చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్న పరిస్థితి. విశాఖ వెళ్తే పవన్ కల్యాణ్‌ను అడ్డుకున్నారు. గతంలో అరాచకాలు చేసిన వాళ్లు ఇప్పుడు నీతులు చెబుతున్నారు. ప్రజలు ప్రతీ అంశాన్నీ గమనిస్తూనే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారు. దాని ఫలితమే కూటమి అద్భుత విజయం. రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై అధికారంలోకి వస్తూనే 7 శ్వేత పత్రాలను విడుదల చేశాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఆదుకున్న కేంద్రానికి ధన్యవాదాలు. నెలకు రూ. 2,750 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌గా అందిస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్ల మేర నిధులు వెచ్చిస్తున్నాం. తల్లికి వందనం స్కీం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందించాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 43.5 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లను అన్ని నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేలా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నాం. పీ4 ద్వారా భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. సంపద ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలం... సంపద పంచగలం. అందుకే జీరో పావర్టీ ద్వారా పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టాం. అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి చేయూత అందించేందుకు పీ4 కార్యక్రమం. పేదరిక నిర్మూలనకు సంబంధించి దేశంలోనే ఇది అత్యుత్తమ మోడల్."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ప్రతి ఒక్కరిలోనూ పరమాత్మను చూడండి

**పరులకు ఎంతో కొంత సేవ చేయండి**

**సేవా భావం కలిగిన వారికి నిరంతరం పరమశివుడు ఆశీస్సులు**

**నగర పోలీస్ కమిషనర్ బాగ్చీ**




విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) సమాజంలో ప్రతి ఒక్కరిలోనూ పరమాత్మను చూడగలిగితే అటువంటి వ్యక్తులు ధన్యజీవులని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి అన్నారు. డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్ లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేహంలోనూ ఆ పరమాత్ముడు కొలువై ఉంటారన్నారు. . చేసే పనులు బట్టి స్వర్గ ప్రాప్తి నరక ప్రాప్తి లభిస్తుందన్నారు.. కాబట్టి ప్రతి ఒక్కరూ అందుకు తగ్గట్లుగానే మంచి పనులతో ముందుకు సాగాలన్నారు. ఇతరులకు ఎంతో కొంత సహాయం చేయగలిగితే అటువంటి వారికి ఆ పరమశివుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

# రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాదండి : సిపిఐ

**ఫిబ్రవరి 14 న జిల్లా కలెక్టరు ఆఫీస్ వద్ద నిరసన జయప్రదం చేయండి**

**మధురవాడలో శుక్రవారం గోడ పత్రిక ఆవిష్కరణ చేసిన సిపిఐ నాయకులు.**



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంతో చలగాటమాడే మెడికల్ మాఫియాను అరికట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు.

శుక్రవారం మధురవాడ సిపిఐ కార్యాలయం వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ ప్రస్తుత సమాజ ప్రాధాన్య అవసరాల విషయంలో విద్య, వైద్యం ప్రధానమైనవని, ప్రాథమికంగా ప్రజారోగ్యం అనేది ప్రభుత్వ బాధ్యతగా రాజ్యాంగం స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం నూతన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తామంటూ ఒంటెద్దు పోకడకు పోతోందని, ఔషదం పేరుతో విషం అమ్మే బోగస్ మెడికల్ కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14వ తేదీ శనివారం విశాఖ జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద నిరసన చేపట్టడం జరుగుతుందని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, పెంటపల్లి కాంతమ్మ, ఎన్ అప్పారావు,కె జగ్గాస్వామి, కె రాంమహేష్, డి సతీష్, మోహన్, మహేష్,నాగరాజు,ఎ ఎన్ బాబు, పి రమణ, కె రామారావు తదితరులు పాల్గొన్నారు

# భాజపా అభ్యర్థుల విజయంలో భాగస్వామ్యం ఆనందదాయకం

- పార్టీ విజయానికి శ్రమించిన కార్యకర్తలకు అభినందనలు
- నాయకత్వం నమ్మకానికి ప్రత్యేక కృతజ్ఞతలు
- భాజపా యువ నాయకులు : సూదుల సాయి అక్షిత్





కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్,కరీంనగర్ కార్పొరేషన్ భాజపా కో-ఆర్డినేటర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థాగత బూత్ కమిటీ, పన్నా కమిటీలలో భాగంగా 66 డివిజన్లలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టామని భాజపా యువ నాయకులు సూదుల సాయి అక్షిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరచిన అభ్యర్థుల విజయంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానవతావాదికి శుభాకాంక్షల వెల్లువ

## ఘనంగా యల్లంపాటి కోటేశ్వరబాబు జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో పలుచోట్ల అన్నదానాలు, చీరల పంపిణీ, విద్యా సామాగ్రి అందజేత ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, పేదల కళ్లలో ఆనందాన్ని వెతుక్కునే 'ఆంధ్రశ్రీ' అవార్డు గ్రహీత, ప్రముఖ సంఘ సేవకుడు యల్లంపాటి కోటేశ్వరబాబు జన్మదిన వేడుకలు నుండి రాత్రి పొద్దుపోయే వరకు శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో పండుగ వాతావరణంలో జరిగాయి. మంచికి మారుపేరుగా నిలిచే ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని వేలాది మంది అభిమానులు, స్నేహితులు స్వచ్ఛందంగా పాల్గొని ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమ్మ ఆశీస్సులతో ప్రారంభం. యల్లంపాటి కోటేశ్వరబాబు తన పుట్టినరోజు వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. తొలుత తనకు జన్మనిచ్చిన తల్లి వీరమ్మ పాదాలకు నమస్కరించి, శాలువాతో సన్మానించి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. మాతృదేవోభవ అనే సూక్తిని నిజం చేస్తూ ఆయన చేసిన ఈ పని అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకుంది. సేవా కార్యక్రమాల హోరు వేడుకల కంటే సేవకే ప్రాధాన్యత ఇస్తూ జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటగిరి పాత బస్టాండు వద్ద 1,000 మందికి, ఓటేరు కాలువ వద్ద 500 మందికి, జలవినాయక స్వామి ఆలయం వద్ద 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అన్ని చోట్ల అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈశ్వరయ్య కాలనీలో 50 మంది గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండలం అల్లిమడుగు పాఠశాలలో 65 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. మిన్నంటిన సంబరాలు శ్రీకాళహస్తి పట్టణం వెలంపాళెంలో టీడీపీ సీనియర్ నేత లక్కమనేని మధుబాబు, మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు నేతృత్వంలో వేల మంది అభిమానుల మధ్య క్రేన్‌తో భారీ గజమాల వేసి కోటేశ్వరబాబును సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పురుషోత్తం ఆధ్వర్యంలో 42 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు

కల్లిపూడిలో ఘనస్వాగతం

తొట్టంబేడు మండలం కల్లిపూడి గ్రామంలోనీ కొప్పల నవీన్ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థుల మధ్య ఘనంగా వేడుకలు జరుపుకునీ అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రాంతంలో.బీపీ అగ్రహారం, వీఎంపల్లి ఫ్లైఓవర్, తెలుగుగంగ కాలనీ, ఎన్టీఆర్ నగర్, లంక మిట్ట, దేవరమిట్ట, ఓటేరు కాలువ ప్రాంతాల్లో నవీన్ , కేశవ, పవన్ , బాలు ఆధ్వర్యంలో యువత భారీ ఎత్తున కేకులు కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. గణ్యుల శుభాకాంక్షలు యల్లంపాటి కోటేశ్వరబాబుకు రాజకీయ, సినీ రంగ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళిమోహన్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అలాగే బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మహిళా అధ్యక్షురాలు ఆలం సుమతి, కుమారి, ఉమేష్ రావు, మిన్నల్ రవి, షాకిరాలి,మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, బాలాజీ రెడ్డి, ఖాదర్, పలువురు కూటమి నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సినీ ప్రముఖులు శుభాకాంక్షలు నటులు రాజశేఖర్, జీవిత, గౌతంరాజు, గుండు సుదర్శన్, సహాయనటి సన, జబర్దస్త్ ఫేమ్ వినోద్, శాంతి స్వరూప్, గబ్బర్ సింగ్ సాయి తదితరులు కోటేశ్వరబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి మనసుతో వేలాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న యల్లంపాటి కోటేశ్వరబాబు జ్ఞాన ప్రసూనామ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, సమాజానికి ఆయన సేవలు నిరంతరం కొనసాగాలని మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ కౌన్సిలర్ నరాల శేఖర్, ముగ్గురు ఇండిపెండెంట్లు చేరిక

- విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరికలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం స్థానిక రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ నరాల శేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా ఇండిపెండెంట్ అభ్యర్థులు కుమ్మరి శిరీష-శ్రీనివాస్, ఆలే (ట్రైలర్) శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ గూటికి చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రజల అభిప్రాయ మార్పును ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన ఓట్ల లెక్కింపు

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో పోలైన ఓట్లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం లెక్కింపు జరిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగగా, బోధన్ మున్సిపల్ కౌంటింగ్ విజయ మేరీ హైస్కూల్ లో, ఆర్మూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ మున్సిపాలిటీ ఓట్లను భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఎన్నికల అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర జిల్లా అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరిపారు. ఉదయం 7.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, స్ట్రాంగ్ రూమ్ ల నుంచి క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించి, ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం సమయానికే జిల్లాలోని బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు పూర్తవగా, అత్యధికంగా 60 డివిజన్లు కలిగి ఉండడం వల్ల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు కూడా కొనసాగింది. అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రాలను సందర్శిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి




ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను జరిపించారు.

# టీపీసీసీ చీఫ్ సొంత మండలం భీంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి జయకేతనం ఎగురవేసింది. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సొంత మండలమైన భీంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ వార్డుల్లో విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. భీంగల్ మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విజయం ప్రజల ఆశయాల గెలుపు అని ఆయన పేర్కొన్నారు. భీంగల్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. భీంగల్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని టీపీసీసీ చీఫ్ హామీ ఇచ్చారు. పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో కష్టపడి పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన భీంగల్ ప్రజలకు మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కేశవపూర్ 10వ వార్డు కౌన్సిలర్ గా గోవర్ధన్ రెడ్డి ఘనవిజయం



మూడుచింతల పల్లి (ప్రశ్నన్యూస్) మూడు చింతల పల్లి మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ గ్రామం 10వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ అభ్యర్థి మెరుపటి గోవర్ధన్ రెడ్డి తన సమీప అభ్యర్థి రెడ్డి జాగ్రత్తి అధ్యక్షుడు మాధవరెడ్డి పై ఘనవిజయం సాధించారు. మొతటిసారిగా ఏర్పడిన మూడుచింతల పల్లి మున్సిపల్ కావడంతో పోటీ తీవ్రంగా ఉన్నా ప్రజల మద్దతితో గెలవడం సంతోషంగా ఉందని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో కేశవపూర్ ప్రజలు ఓట్లు వేసి గెల్పించినందు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అధిక మెజారిటితో గెల్పించడం వల్ల తన బాధ్యత మరింత పెంచిందని ప్రజల అవసరాల మేరకు పనిచేస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీఇచ్చారు. ముఖ్యంగా తన గెలుపుకు కృషిచేసిన సుంకు కృష్ణారెడ్డి, గొప్ప శ్రీధర్ రెడ్డి, వేముల నరేందర్ రెడ్డి, బుట్టంగారి వెంకట్ రెడ్డి, పల్లెపు స్వామి, తో పాటు నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

# రెండేళ్ల ప్రజా పాలనకు ప్రజల ఆమోద ముద్ర

## ప్రజా ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని (ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ గెలుపు మాత్రమే కాదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడమే అజెండాగా పెట్టుకున్న శక్తులకు ఈ ప్రజా తీర్పు ఓ చెంప దెబ్బ అని వాఖ్యానించారు. ఓ వైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరోవైపు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్న మా ప్రభుత్వ సంకల్పానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ఈ గెలుపు ప్రభుత్వంపై బాధ్యతను మరింత పెంచిందని, ఈ స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి తీరుతామన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా, అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు.... ఈ ఎన్నికల్లో విజయం కోసం ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మార్గ నిర్దేశనంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

# 'ఫంకీ' మూవీ రివ్యూ..

**విశ్వక్‌సేన్ కొత్త మూవీ ఎలా ఉందంటే.!**
**సినిమా పేరు: ఫంకీ**
**తారాగణం: విశ్వక్‌సేన్, కయాదు లోహర్, నరేష్, మిర్చి సంపత్..**
**దర్శకత్వం: కె.వి.అనుదీప్**
**సంగీతం: భీమ్స్ సిసిరోలియో**
**నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య**



యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న విశ్వక్‌సేన్ కథానాయకుడిగా 'జాతిరత్నాలు' వంటి బ్లాక్‌బాస్టర్ చిత్రానికి దర్శకుడైన కె.వి.అనుదీప్ దర్శకత్వంలో సినిమా అనగానే 'ఫంకీ'పై ఆడియన్స్‌లో ఓ పాజిటివ్ బజ్ మొదలైంది. పైగా ప్రతిష్టాత్మక నిర్మాణం సంస్థ సితార ఎంటర్‌టైన్మెంట్స్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో కచ్చితంగా సినిమా బావుంటుందనే అంచనాలో ప్రేక్షకులు ఉన్నారు. మరి అందరి అంచనాలనూ 'ఫంకీ' అందుకున్నదా? కె.వి.అనుదీప్ 'జాతిరత్నాలు' లాంటి మ్యాజిక్ మళ్లీ చేశాడా? విశ్వక్‌సేన్‌ని విజయం వరించిందా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకి వెళ్లాలి..

### కథ

కోమల్(విశ్వక్‌సేన్) దర్శకుడిగా తొలి సినిమా చేస్తుంటాడు. అనుకున్న దానికంటే బడ్జెట్ పెంచేయడంతో అవకాశం ఇచ్చిన నిర్మాత అనారోగ్యపాలవుతాడు. తన తండ్రిని ఈ స్థితికి తెచ్చిన కోమల్‌పై నిర్మాత కూతురు చిత్ర(కయాదు లోహర్)కి చెప్పలేనంత కోపం వస్తుంది. కోమల్‌ని దర్శకుడిగా తీసేస్తుంది. సినిమా ఆపేస్తుంది. ఇక ఎలాగోలా చిత్ర కోపాన్ని తగ్గించి సినిమాలు మళ్లీ మొదలుపెట్టాలని కోమల్ శతవిధాలా ప్రయత్నిస్తుంటాడు. ఓ దశలో చిత్ర ఒప్పుకుంటుంది. మిగిలిన సినిమాను తాను చెబుతున్న బడ్జెట్‌లో కాకుండా కేవలం కోటి రూపాయల్లో పూర్తి చేయాలనే షరతుతో సినిమాను మళ్లీ మొదలు పెడుతుంది చిత్ర. ఈ ప్రయాణంలో కోమల్, చిత్ర మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఇంతకీ కోమల్ అనుకున్న బడ్జెట్‌లో సినిమా పూర్తి చేయగలిగాడా? నిర్మాత కుమార్తె చిత్రను పెళ్లాడగలిగాడా? సినిమా తెరకెక్కించే క్రమంలో కోమల్‌కు ఎదురైన సమస్యలేంటి? వాటిని తను ఎలా అధిగమించాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

### విశ్లేషణ

దర్శకుడు అనుదీప్ కేవలం నవ్వించడానికే ఈ సినిమా తీసినట్టు అనిపిస్తుంది. కథలో కామెడీ ఉండాలి కానీ.. సినిమానే కామెడీ కాకూడదు. ఓ సింపుల్ లైన్‌ని సినిమాగా తీసుకొని ఫన్ మోడ్‌లో సినిమా అంతటినీ నడిపించాడు దర్శకుడు అనుదీప్. ఈ సినిమాలోని ప్రధాన పాత్రలతో పాటు మధ్య వచ్చి వెళ్లిపోయే పాత్రలు సైతం సైటైర్లు వేస్తుంటాయి. దీనికోసం దర్శకుడు రాసుకున్న ఫన్నీ వన్‌లైనర్లు కొన్ని చోట్ల బాగానే పేలాయి. ఈ కథలో హీరోయిన్‌ని హీరో ప్రేమిస్తాడు. కానీ అమ్మతో కాసేపు ఫోన్లో మాట్లాడటాన్ని మాత్రం గలీజుగా ఫీలవుతాడు. బంధాలంటే అతనికి గలీజు. అది తప్పని హీరోయిన్‌ని ప్రేమించిన తర్వాత తెలుసుకుంటాడు. దీన్ని బట్టి హీరో పాత్ర చిత్రణని అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా దర్శకుడు అనుదీప్ ఈ కథలో బంధాలకు విలువివ్వాలని చెప్పాడు. హీరోహీరోయిన్ల మధ్య ప్రేమ ఉంటుంది.. కానీ వ్యక్తపరచుకునే అవకాశం, సందర్భం వారిద్దరికీ రాదు. ఈ నేపథ్యంలో ఇద్దరూ పడిన అంతర్మథనం బావుంది. అక్కడక్కడ దిల్‌రాజు, నాగవంశీ, కల్యాణ్‌కృష్ణ, హరీష్‌శంకర్, చిత్ర దర్శకుడు కె.వి.అనుదీప్.. వీరంతా సందర్భానుసారం అలా కనిపించి, ఇలా మాయమై సినిమాకు నిండుదనాన్ని తెచ్చారు. మొత్తంగా సినిమా ఆద్యంతం నవ్విస్తూ, నవ్వించడానికి ప్రయత్నిస్తూ సాగింది..

### నటీనటులు

విశ్వక్‌సేన్ ఎప్పటిలాగే తనదైన జోష్‌తో ఆకట్టుకుంటాడు. ఈ కథలో ఆయన కొత్తగా చేయడానికి ఏం లేదు. ఉన్నంతలో బాగా చేశాడు. కథానాయిక కయాదు లోహర్ ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్. తను చాలా అందంగా కనిపించింది. అంతే అందంగా నటించింది కూడా. నిర్మాత కూతురుగా ఆమె నటన ఈ సినిమాకు హైలైట్. ఇక నరేష్ ఎప్పటిలాగే తనదైన నటనా పటిమతో ఆడియన్స్‌ని కట్టిపడేస్తారు. మిర్చి సంపత్ ఇందులో జీకే.. అనే కామెడీ విలన్‌గా కనిపిస్తారు. ఆయన కూడా అక్కడక్కడ నవ్విస్తారు. ఇక ఈ సినిమాలోని మిగతా తారాగణం కూడా పరిధిమేర రక్తికట్టించారు.

### సాంకేతికంగా

కె.వి.అనుదీప్ సినిమా నేపథ్యంలో కూడిన కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ కథ రాసుకున్నాడు. కథలో ఇంకాస్త సీరియస్‌నెస్ ఉంటే బావుండేది. కథ ఆద్యంతం లైటర్‌వేలో సాగింది. కథలో సంఘర్షణలు తక్కువ. అక్కడక్కడ హీరోకు ఎదురయ్యే సమస్యలను కూడా కామెడీగా సాగాయి. మొత్తంగా ఆడియన్స్‌ని నవ్వించే విషయంలో కొంతమేర కె.వి.అనుదీప్ సక్సెస్ అయ్యారని చెప్పొచ్చు. భీమ్స్ సిసిరోలియో సంగీతం బావుంది. కెమెరా వర్క్ డల్‌గా అనిపించింది. కలర్ గ్రేడింగ్ సరిగ్గా చేస్తే బావుండేది. మొత్తంగా నిర్మాణ విలువలు బాగానే ఉన్నాయి. కామెడీ సినిమాలను ఇష్టపడే వాళ్లకు, ముఖ్యంగా యూత్‌కి ఈ సినిమా నచ్చొచ్చు.

# ఇది అరుదైన కలయిక



'ఇందులో నా పాత్ర పేరు మిత్ర. తను సరదాగా ఉండే మధ్యతరగతి అమ్మాయి. బాగా మాట్లాడుతుంది. అనుకున్నది చేసేస్తుంది. కొత్తగా ఆలోచిస్తుంది. జాబ్ కోసం చెన్నై వస్తుంది. ఇందులో 'చెప్తా చెప్తా..' అనేది నా ఊతపదం. సినిమా పూర్తయ్యేలోపు ఈ మాట చాలాసార్లు వింటారు. దర్శకుడు అశ్విన్ నా పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారు' అని మానస వారణాసి పేర్కొన్నది. సంతోష్ శోభన్‌కు జోడీగా ఆమె నటించిన రొమాంటిక్ లవ్‌స్టోరీ 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకుడు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందింది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో మానస వారణాసి విలేకరులతో ముచ్చటించారు. 'ఆడిషన్ కోసం ఈ టీమ్‌ని కలిశాక, మూవీ మేకింగ్ పట్ల వీరెంత ప్యాషన్‌తో ఉన్నారో తెలిసింది. ఇది రొటీన్ ప్రేమకథ కాదు. మిత్ర, శివల ప్రపంచాలు వేరు. వారి లక్ష్యాలు వేరు. వేరే వేరే ప్రాంతాల నుంచి చెన్నై వస్తారు. అసలు ఇలాంటి జంట కలవడమే అరుదైన విషయం. సంతోష్ మంచి కోస్టార్. సినిమా పట్ల తనకు చాలా ప్యాషన్ ఉంది. తను పట్టుదలగా నటిస్తుంటే పక్కన వాళ్లకు కూడా ఎనర్జీ వస్తుంది. ఇందులో నేను బాగా చేశానంటే కారణం ఓ విధంగా సంతోష్ శోభనే' అని తెలిపింది.

# సహజత్వానికి దగ్గరగా...



శ్రీనాథ్ మాగంటి హీరోగా నటిస్తున్న చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. బాల సతీష్ దర్శకుడు. గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల కథానాయికలుగా నటిస్తున్నారు. మార్చి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం చిత్ర టీజర్‌ను హీరో విశ్వక్‌సేన్, దర్శకుడు తరుణ్‌భాస్కర్ ఆవిష్కరించారు. రూటెడ్ కథాంశంతో సహజత్వానికి దగ్గరగా అనిపించే చిత్రమిదని, విభిన్న కథగా ఆకట్టుకుంటుందని హీరో శ్రీనాథ్ మాగంటి తెలిపారు. అద్భుతమైన కథ ఇదని, ఆర్టిస్టులందరూ సూపర్ పర్‌ఫార్మెన్స్ కనబరిచారని విశ్వక్‌సేన్ అన్నారు. వినోదంతో పాటు చక్కటి సందేశం కలబోసిన కథాంశమిదని దర్శకుడు తెలిపారు. రాజేష్, మురళీధర్ గౌడ్, రాజ్ కుమార్ కసిరెడ్డి, సాయిప్రసన్న తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అమ్మముత్తు, సంగీతం: సురేష్ బొబ్బిలి, రచన-దర్శకత్వం: బాలసతీష్.

## టాలీవుడ్‌లో మరో రూరల్ కామెడీ డ్రామా..

***'మెన్షన్ హౌస్ మల్లేష్' టీజర్ అదిరింది!***



టాలీవుడ్‌లో ప్రస్తుతం రూరల్ బ్యాక్‌డ్రాప్ కామెడీ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడూ అదే కోవలో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. శ్రీనాథ్ మాగంటి హీరోగా, బాల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మించారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ టీజర్ చూస్తుంటే.. 'శంకరమ్మ టెంట్ హౌస్' నడుపుకుంటున్న కథానాయకుడు (శ్రీనాథ్ మాగంటి) పెళ్లి జరుగగా.. శోభనం రోజు రాత్రి పెళ్లి కూతురు సడన్ షాక్ ఇస్తుంది. మరి పెళ్లి కూతురు ఇచ్చిన షాక్ ఏంటి. ఈ షాక్ తిన్న మన హీరో ఏం చేశాడు అనేది ఈ సినిమా కథ. ఈ చిత్రం మార్చి 06 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈచిత్రంలో శ్రీనాథ్ మాగంటితో పాటు, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. మురళీధర్ గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి వంటి సీనియర్ ఆర్టిస్టులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అమ్మ ముత్తు సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఎడిటింగ్ బాధ్యతలను గ్యారీ బి.హెచ్ నిర్వహించారు.

# అలా జరిగిన కథ



విజయ్, శీతల్‌భట్ జంటగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ 'అలా జరిగిన కథ'. ప్రభు సూర్య దర్శకుడు. రేణుక శ్రీనివాస్ నిర్మాత. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ప్రెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సినిమా కథ, కథనాలు కొత్తగా ఉంటాయని, కథను ప్రేమించి అంతా పనిచేశారని దర్శకుడు ప్రభు సూర్య తెలిపారు. 'ఇది మా సంస్థ నుంచి వస్తున్న తొలి సినిమా. దర్శకుడు సూర్య అద్భుతమైన కథను రాసుకున్నారు. టీమంతా ప్రాణం పెట్టి పనిచేశారు. మా తొలిప్రయత్నానికి ప్రేక్షకుల ఆశీస్సులుంటాయని నమ్ముతున్నాం' అని ఆశాభావం వెలిబుచ్చారు. ఇంకా హీరో విజయ్, డీవోపీ కేవీ గోలంధర్, మ్యూజిక్ డైరెక్టర్ మహావీర్, జ్యోతి, నటులు చిత్రంశ్రీను, రవివర్మ, జబర్దస్త్

# వాట్సాప్ వాడను.. ఫేస్‌బుక్‌కు

## ఎప్పుడో గుడ్‌బై చెప్పేశా : నటి రజిషా విజయన్



ప్రస్తుత డిజిటల్ యుగంలో ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు స్మార్ట్‌ఫోన్ చేతిలో లేనిదే గడవని పరిస్థితి నెలకొంది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ప్రతి ఒక్కరూ ఎక్స్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల్లో గంటల తరబడి గడుపుతూ వర్చువల్ ప్రపంచంలో మునిగితేలుతున్నారు. అయితే వీరందరికీ భిన్నంగా తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవనశైలిని ఏర్పరచుకుని అందరినీ ఆశ్చర్యపరుస్తోంది స్టార్ హీరోయిన్ రజిషా విజయన్. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాల తార.. గత ఎనిమిదేళ్లుగా వాట్సాప్‌ను ఉపయోగించడం లేదని తెలిపి అందరినీ షాక్‌కి గురిచేసింది. కాలేజీ చదువు పూర్తికాగానే ఫేస్‌బుక్‌కు గుడ్‌బై చెప్పేసిన ఆమె ప్రస్తుతం కేవలం ఇన్‌స్టాగ్రామ్‌ను మాత్రమే చాలా అరుదుగా వాడుతున్నట్లు తెలిపింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రజిషా తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను పంచుకుంటూ.. సోషల్ మీడియా మాయలో పడి విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే, నిజ జీవితానికే ప్రాధాన్యత ఇవ్వడం తనకు ఇష్టమని స్పష్టం చేసింది. వర్చువల్ బంధాల కంటే ప్రత్యక్షంగా మనుషులతో గడపడమే మిన్న అని ఆమె పేర్కొంది. మాస్ మహారాజా రవితేజ సరసన 'రామారావు ఆన్ డ్యూటీ' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రజిషా, తన నటనతో మరియు క్యూట్ లుక్స్‌తో మంచి మార్కులు కొట్టేసింది. ఇటీవల మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'కాలంకావల్' చిత్రంలోనూ కీలక పాత్ర పోషించి మెప్పించింది. సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ, సోషల్ మీడియా విషయంలో తీసుకున్న ఈ సంచలన నిర్ణయం ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్ అయింది. సోషల్ మీడియా ప్రపంచానికి దూరంగా ఉంటూ కూడా కెరీర్‌లో ఎలా రాణించవచ్చో రజిషా విజయన్ నిరూపిస్తోందని నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# 3 నెలల్లోనే సతీలీలావతి షూటింగ్ పూర్తి చేశా : లావణ్య త్రిపాఠి

టాలీవుడ్ భామ లావణ్య త్రిపాఠి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సతీలీలావతి (ఞాఫ్ష్రఱ రావవశ్రీఖఱఖ్ష్రఱ).తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్.. టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ మూవీ ప్రమోషనల్ ఈవెంట్‌లో మార్చి 6న సినిమాను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈవెంట్‌లో లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు నేను ప్రెగ్నెంట్‌ని. కేవలం 3 నెలల్లోనే షూటింగ్ పూర్తి చేశాను. దర్శకనిర్మాతల సపోర్ట్ వల్లే షూటింగ్ చేయగలిగాను. సప్తగిరితో పనిచేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో దేవ్ మోహన్ నటన అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. ఎంటర్‌టైనింగ్‌గా సాగే చిత్రం సతీలీలావతి. ఈ సినిమా అందరికీ నచ్చుతుందని.. మార్చి 6న సినిమాను చూసి పెద్ద హిట్ చేస్తారని కోరుకుంటున్నానంది లావణ్య త్రిపాఠి.కమల్ హాసన్ నటించిన సతీ లీలావతితో నా సినిమాను పోల్చనని డైరెక్టర్ తాతినేని సత్య అన్నాడు. అందరూ రిలేట్ అయ్యేలా.. అందరికీ కనెక్ట్ అయ్యేలా సినిమా తీశామని..



మార్చి 6న మూవీని చూసి అందరూ ఎంజాయ్ చేస్తారని ధీమా వ్యక్తం చేశాడు. సతీలీలావతి చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్ బాబు ఎం, రాజేష్ టి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

# తండ్రీకొడుకుల కథ హే భగవాన్

సుహాస్, శివానీ నాగరం, సీనియర్ నరేష్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న కామెడీ ఎంటర్‌టైనర్ 'హే భగవాన్'. గోపి అచ్చర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. ఈ నెల 20న సినిమా విడుదల కానుంది. బన్నీవాసు, వంశీ నందిపాటి కలిసి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. అగ్ర కథానాయకుడు సాయిదుర్గతేజ్ ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. మరో అతిథి డైరెక్టర్ రామ్ అబ్బరాజు సినిమా విజయంపై నమ్మకం వెలిబుచ్చారు. రీసెంట్‌గా ఫస్ట్‌కాపీ చూశానని, తప్పకుండా సక్సెస్ అవుతుందని నిర్మాత బన్నీవాసు నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కథను ఊహించి చెప్పిన అయిదుగురికి 20వేలు ప్రైజ్ మనీ ఇవ్వబోతున్నామని, సుహాస్ కెరీర్‌లోనే ఇది అతిపెద్ద విజయం అవుతుందని వంశీ నందిపాటి



ఆశాభవం వెలిబుచ్చారు. సుహాస్ మాట్లాడుతూ 'ఆద్యంతం నవ్వులు పంచే సినిమా ఇది. నరేష్‌గారితో కలిసి పనిచేయడం హ్యాపీగా ఉంది. ఈ సినిమా విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు.ట్రైలర్ చూసి ఈ సినిమా పాయింట్‌ని గెస్ చేయలేరని, అందుకే 'నాట్ ఎ ట్రైలర్' పేరుతో ట్రైలర్ విడుదల చేశామని, తండ్రికొడుకుల ఎమోషన్స్‌తో సాగే ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందని దర్శకుడు గోపీ అచ్చర అన్నారు. ఇంకా నరేష్, శివానీ నాగరం కూడా మాట్లాడారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

**అభివృద్ధి దిశగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా**



సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్( రాజు) మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యమని సర్పంచ్ వెల్లి సంగమేశ్వర్ తెలిపారు శుక్రవారం కొల్చారం మండల పరిధిలో రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు వేసి ప్రజల దారిది తీర్చేందుకు బోరు మోటర్ ను వేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు 10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య గంగరాజు మధు మల్లేశం రాము తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా

**- బోయినిపల్లిలో కాంగ్రెస్ నేతల సంబరాలు**

**- ఎమ్మెల్యే సత్యం నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లోనూ ఘన విజయం సాధిస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు : వన్నెల రమణారెడ్డి**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భాగంగా, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో చొప్పదండి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 85 శాతానికి పైగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ దక్కించుకున్న నేపథ్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి ప్రజా ప్రభుత్వానికి అండగా ఉన్న చొప్పదండి పట్టణ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండల ప్రజల సహకారంతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కూడా కైవసం చేసుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, సర్పంచ్‌లు నల్ల మోహన్, ఏనుగుల కనుకయ్య, ఉయ్యాల శ్రీనివాస్, కొడగాని వెంకటేష్, గంగాధర లక్ష్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మెరుపుల మహేష్, సంబ లక్ష్మిరాజం సత్యనారాయణ రెడ్డి, ధర్మయ్య, సువిన్ యాదవ్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, చంద్రగిరి వెంకటేష్, చంద్రయ్య, మునిందర్, జాగిరి వెంకటేష్, నేరెళ్ల అంజయ్య, ధనుంజయ్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడి పట్టం కట్టిన ప్రజలు

**కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ప్రజా సేవలో ప్రజల కోసం పరితపించే నాయకులు చాలా అరుదు ఎన్నికల్లో గెలుపు పదువులు రాగానే గర్వాంగా ఫీల్ అయ్యే నాయకులు ఓటు వేసిన ప్రజలు పట్టించుకునే నాయకులు ఈ రోజుల్లో వున్నారు. మెదక్ పట్టణ ములోని మున్సిపల్ ఎన్నికల్లో రెండు సార్లు ఐదు వార్డు నుండీ ప్రజల విశ్వాసంతోగెలిపొందారు. వార్డు ప్రజలు వార్డలో సమస్యలు వచ్చిన ఫోన్ చేసిన వెంటనే పరిష్కారం చేసే నాయకులు మామిండ్ల ఆంజనేయులు పండుగలకు పర్వదినాలకు వినాయక చవితి. బతుకమ్మ దసరా సంక్రాంతి పండుగలను ప్రజల మధ్యలోనే జరుపుకుంటారు. వార్డు ప్రజలు ఒక సోదరుడుగా భావిస్తూ ఎంతో ఆప్యాయంగా అంజన్న పిలిచే నాయకుడు ప్రజా నాయకుడిగా ప్రజా బంధువుగా ఈ ఎన్నికల్లో గెలుపొందారు ఈ సందర్భంగా ఐదో వాడు ప్రజలకు ఐదు వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు మీ ప్రేమ అనురాగాలు ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే నా గెలుపు సుసాధ్యమైందని ఈ విజయం మా వార్డు ప్రజలని వారికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు మీడియాతో తెలిపారు.

# 21 వ డివిజన్ ప్రజల స్పష్టమైన తీర్పు

**- భారీ మెజారిటీతో వారాల నర్సింగం గెలుపు**

**- గజమాలతో అభిమానుల సన్మానం**

**- శుభాకాంక్షలు - ఘనంగా సంబురాలు**

**- డివిజన్ అభివృద్ధే లక్ష్యం**

**- ప్రజల నమ్మకమే నా బలం**

– 21 వ డివిజన్ కార్పోరేటర్ : వారాల నర్సింగం






కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వారాల నర్సింగం ఘన విజయం సాధించిన సందర్భంగా డివిజన్‌లో సంబరాలు నెలకొన్నాయి. స్థానికులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనను గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. టపాసులు పేల్చుతూ, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ వారాల నర్సింగం మాట్లాడుతూ, "ఈ విజయం నా వ్యక్తిగతమైంది కాదు, 21వ డివిజన్ ప్రజల విజయం. నాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, చొప్పదండి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం నాయకత్వంలో, ప్రజా ప్రభుత్వం సహకారంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కృషి చేస్తాను. డివిజన్ అభివృద్ధి, మౌళిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రాధాన్యం" అని తెలిపారు. అనంతరం పలువురు అభిమానులు మాట్లాడుతూ,"నర్సింగం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఆయన గెలుపు డివిజన్ అభివృద్ధికి నాంది. డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. విజయోత్సాహంలో భాగంగా డివిజన్‌లో ర్యాలీ నిర్వహించి, నాయకుడికి మద్దతుగా నినాదాలు చేశారు. 21వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా కృషి చేస్తామని పార్టీ శ్రేణులు వెల్లడించారు.

# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**- ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని వినతి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని సంకెపల్లి గ్రామానికి చెందిన గీత పారిశ్రామిక సహకార సంఘ సభ్యుడు ఎల్లయ్య తండ్రి నాగుల రాజేశం గౌడ్ ఈనెల 11-02-2026 బుధవారం సాయంత్రం సుమారు 5:30 గంటలకు కల్లు తీయడానికి తాటి చెట్టు ఎక్కిన సమయంలో ప్రమాదవశాత్తు మోకు జారి కిందపడ్డాడు. ఈ ఘటనలో ఆయనకు పక్కటెముకలు విరిగి, ఊపిరితిత్తులకు గాయాలు కావడంతో తీవ్రంగా గాయపడ్డారు.ప్రస్తుతం ఎల్లయ్య కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం ఆబ్కారీ జిల్లా అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం నుంచి ఎక్స్గ్రేషియా మంజూరు చేసి అతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, యువజన విభాగం జిల్లా నాయకుడు నాగుల రాము గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షుడు నాగుల రాజేశం గౌడ్ ఉన్నారు.

# ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**భక్తులకు అసౌకర్యకం కలుగకుండా చర్యకు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, సూర్య శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

**- శశాంక్ హాస్పిటల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ బి తండాలో వాలీబాల్ పోటీలు**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల ఎస్ బి తండాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలా వాలీబాల్ టోర్నమెంట్, హంసర్ నాయక్ ఆధ్వర్యంలో శశాంక్ ఫౌండేషన్ మోతిలాల్ డాక్టర్ సహకారంతో నిర్వహించారు. ముగింపురోజు మోతిలాల్ డాక్టర్ పాల్గొని గెలిచిన టీమ్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోతిలాల్ డాక్టర్ ను తండావాసులు చాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ఆటల పోటీలలో 24 జట్లు పాల్గొన్నాయి ఈ పోటీల్లో మైలారం,పడకల్ తండా జట్లు ఫైనల్ కు చేరాయి తుదిపోరు లో మైలారం జట్టు విజేతగా నిలిచింది విజేతలకు శశాంక్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కేతావత్ మోతిలాల్ నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ గిరిజన బిడ్డలు అభివృద్ధి చెందాలని ఇలాంటి టోర్నమెంట్లు ఇంకా నిర్వహించి మనుషుల మధ్యలో దూరాన్ని తగ్గించుకోవాలని ఆయన కోరారు మానసిక ఉల్లాసమే కొరకే క్రీడలు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది. వ్యక్తి దృఢంగా తయారవుతారు ఆ వ్యక్తి దృఢంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డా కేతావత్ మోతిలాల్, పాండు, సర్పంచ్ రమేష్ నాయక్ ,బాలు, హంసర్ నాయక్, దుబ్బాక మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కు నెరవేర్చుకున్న అభిమాని... భక్తితో కృతజ్ఞత తెలిపిన యువకుడు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభిమానం భక్తిరూపం దాల్చిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.
మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన కొండ్లెపు చిన్న ముత్యం విజయం సాధించాలని ఆయన అభిమాని అర్జున్ మొక్కు కున్నాడు. ముత్యం ఘన విజయంతో గెలిస్తే శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి తలనీలాలు సమర్పిస్తానని సంకల్పించిన అర్జున్, ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తన మాట నిలబెట్టుకున్నాడు. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో చిన్న ముత్యం స్పష్టమైన మెజార్టీతో విజయం సాధించడంతో అర్జున్ ఆలయానికి వెళ్లి స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, చిన్న ముత్యం ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# విలాసాగర్ శ్రీశ్రీశ్రీ త్రిలింగ సంగమేశ్వర జాతరకు ఎమ్మెల్యే సత్యం కు ఆహ్వానం

**- భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలి**

**- విలాసాగర్ గ్రామ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర మహోత్సవానికి చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంను హాజరు కావాలని కోరుతూ శుక్రవారం విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్యతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించి, మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.
శ్రీశ్రీశ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామివారి మహాశివరాత్రి జాతర మహోత్సవానికి బోయినిపల్లి మండలం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ ఏనుగుల కనుకయ్య కోరారు.

# దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల శ్రీకాళహస్తి దేవస్థానంకు పట్టు వస్త్రములు




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసునాంబ సమేత కాళహస్తీశ్వర స్వామి వార్లకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, విజయవాడ తరుపున పట్టు వస్త్రములను కనకదుర్గ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బుర్ర రాధాకృష్ణ గాంధీ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి శినా నాయక్ గార్లచే సమర్పించడమైనది. సదరు కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బుర్ర రాధాకృష్ణ గాంధీ సభ్యులు కళావతి, సరిత, సరోజినీ పద్మావతి, భూలక్ష్మి, బుల్లబ్బాయి, ఆలయ కార్యనిర్వహణాధికారి శినా నాయక్, ఏ ఈ ఓ వెంకటరెడ్డి, పర్యవేక్షకులు కళ్యాణి, వేద పండితులు కపిలవాయి గణపతి విష్ణుభట్ల సందీప్ శర్మ మరియు సిబ్బంది, శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి టి. బాపిరెడ్డి, ఉజూా చీ= కృష్ణారెడ్డి, ఆలయ ~ాజూా విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ~ాజూా మోహన్, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ కరుణాకరన్ గురుకుల్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా కాంగ్రెస్ గెలుపులు

# సిరిసిల్లలో బీఆర్ఎస్ సంబరాలు

- సిరిసిల్ల ఓటరు మహాశయ మీ దారి మీదేనయ్య
- కేటీఆర్ వ్యూహాత్మక ఎత్తుగడలతో ఊహించని విజయం
- ఆ మండల వాసులు అడుగుపెడితే ఆగమే
- సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన ఫలితాలు
- బీఆర్ఎస్ 27 ఆధిత్యం. కాంగ్రెస్ 6, బిజెపి 5, స్వతంత్రులు 1
- సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ప్రశ్న న్యూస్ ప్రత్యేక కథనం



(దుర్గం విజయ్ బాబు--ప్రశ్న న్యూస్ బ్యూరో)

రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిస్తే, సిరిసిల్లలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ సంబరాలు జరుపుకుంది. ఇక్కడ ప్రత్యేకమైన మార్పులే చోటు చేసుకున్నాయి. మొత్తానికి సిరిసిల్ల ఓటరు మహాశయ మీ దారి మీదేనయ్య అని మరోసారి చెప్పినట్లు అయ్యిందని ఎన్నికల ఫలితాలు, రాజకీయ పరిశీలకులు సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానిస్తున్నారు.

### కేటీఆర్ వ్యూహాత్మక ఎత్తుగడలతో ఊహించని విజయం

సిరిసిల్ల మున్సిపాలిటీలో మొత్తం 39 స్థానాలు ఉండగా, 27 స్థానాల్లో భారత రాష్ట్రపతి విజయకేతనం ఎగురవేసింది. ప్రత్యేక ఏమిటంటే గతంలో ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేవలం 22 స్థానాల్లో విజయం సాధించగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో 27 స్థానాల్లో జయ కేతనం ఎగురవేయడం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు వ్యూహాత్మక ఎత్తుగడలే ఆ పార్టీకి ఊహించని విజయాన్ని అందించాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

### కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు సిరిసిల్ల ప్రజలను ప్రభావితం చేయలేదు

సిరిసిల్ల నేతన్నలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, సంక్షేమ పథకాలు ఏవి ఇక్కడ ప్రజలు ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యమే. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్లలో ఆశించిన ప్రభావం చూపకపోవడంపై ఆ పార్టీ నాయకుల్లో ఉన్న అనైక్యతే కారణమా.? అనే ప్రశ్నలు ప్రజల్లో జోరుగా చర్చ నడుస్తోంది. గతంతో పోల్చుకుంటే కాంగ్రెస్ పార్టీకి మెరుగైన ఫలితాలు వచ్చిన 2 స్థానాల నుంచి 6 స్థానాలకు పెరిగింది అంతే. పట్టణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఆకట్టుకోలేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. గతంలో 2 స్థానాల నుంచి ప్రస్తుతం 6 స్థానాలకు చేరిన మున్సిపల్ పీఠాన్ని చేజార్చుకోవడం పై పట్టణంలో జోరుగా చర్చ నడుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభావం సిరిసిల్ల పై ఏమాత్రం లేదని అధికారం లేకున్నా కేటీఆర్ కె ప్రజలు జై కొట్టడం రాష్ట్రవ్యాప్తంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

### బిజెపిని నమ్మలేకపోతున్న ప్రజలు..


భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో వ్యవహరించిన తీరుపై ప్రజల్లో అనేక అనుమానాలు అపోహలు వెల్లివెత్తిన పరిస్థితి కనిపించింది. మునిసిపల్ ఎన్నికల్లో సిరిసిల్లలో ఆ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదనే చెప్పాలి. కాకపోతే గతంలో 3 స్థానాల నుంచి ప్రస్తుతం 5 స్థానాల్లో విజయం సాధించడం ఆ పార్టీ కొంత మేరకు ప్రజల్లో ప్రభావం చూపిందనే చెప్పవచ్చు. గతంలో కంటే ఈసారి స్వతంత్ర అభ్యర్థులు తీవ్రంగా ప్రభావం చూపుతారనుకున్నా అంచనాలను తలకిందులు చేస్తూ కేవలం 1 స్థానానికే పరిమితం కావడం గమనించవచ్చు. మొత్తానికి మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల ఓటరు ఇచ్చిన తీర్పు కేవలం సిరిసిల్ల మున్సిపాలిటీకి పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలమనే చెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలో పార్టీ అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఈ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. మొత్తానికి సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ఓటరు ఇచ్చిన తీర్పు పోటీలో ఉన్న అభ్యర్థులకు గుణపాఠమని చెప్పకనే చెబుతున్నారు.

### ఆ మండల వాసులు అడుగుపెడితే ఆగమే

ఆగయ్య దిశ నిర్దేశంతో సిరిసిల్ల పట్టణంలో గల్లి గల్లి తిరుగుతూ ఎల్లారెడ్డిపేట బీఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారంతో గెలుపే లేని గల్లీలో గులాబీ జెండాను ఎగరేశారు. అభ్యర్థిని ఆగం చేస్తూ, ఓటర్ను ప్రసన్నం చేసుకుంటూ ఒక్కొక్క ఓటును అభ్యర్థిస్తూ కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరిగినంత పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు విశేష సేవలు అందించారు. వారి కష్టానికి తగ్గ ఫలితాలు రావడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరుగా సంబరాలు జరుపుకున్నారు.

# పెద్దోళ్లకే పెద్దమ్మ

- జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో సాధారణ భక్తులకు దర్శనం దూరమవుతుందా.?
- ఆలయాలలో భక్తులకు ఉచిత ప్రసాదం కూడా పెట్టని వైనం
- పులిహోర, లడ్డు అమ్మడం కోసం, అమ్మవారి ఉచిత ప్రసాదాన్ని దూరం చేశారా.?
- దేవాలయాలు వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారా.?
- ఆలయం తెరిచినప్పటి నుండి మూసేంతవరకు ఉచిత ప్రసాదం ఇవ్వాలన్న బాధ్యత మరిచారా.?
- ఉచిత ప్రసాదం కోసం కేటాయించిన డబ్బు ఈవో, సిబ్బంది జేబుల్లోకేనా.?





(గౌటీ రామకృష్ణ - ప్రశ్న న్యూస్)

"అమ్మ అందరికీ సమానం" అన్న భావన ఎక్కడో కరిగిపోతోందా.? దేవాలయాలు భక్తికి కేంద్రాలు కావాలి. వీఐపీలకు దగ్గర నుంచి దర్శనం, సామాన్య భక్తులకు క్యూలలో గంటల తరబడి నిరీక్షణ చేసిన దూరం నుండి దర్శనం, ఇదేనా దేవాలయ అధికారుల ధర్మం.? అనే ప్రశ్నలు భక్తుల్లో పెరుగుతున్నాయి.

### వీఐపీ దర్శనాలకు ప్రత్యేక మార్గం, సాధారణ భక్తులకు ఒకే మార్గం..

ఆలయంలో పండుగలు, ముఖ్యంగా బోనాలు వంటి వేళల్లో, ఆది, మంగళ, శుక్ర వారాల్లో వీఐపీలకు ప్రత్యేక దర్శనాల పేరుతో ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, అధికారులకు దగ్గర నుంచే దర్శనం కల్పిస్తుండగా, సాధారణ భక్తులు మాత్రం గంటల తరబడి క్యూలలో నిలబడి దర్శనం కోసం ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తమవుతోంది. అంతసేపు నిరీక్షించిన బయటి నుండే దర్శనం చేసుకుని వెళ్లిపోవాలని అప్పటికే సిబ్బంది అతి ఉత్సాహంతో పంపించి వేయడం చేస్తారని అమ్మవారిని ఒక సెకండ్ కూడా దర్శించుకునే భాగ్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఓవరాక్షన్ చేయడం పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీఐపీలు గుడిలోపల దర్శనం చేసుకుని పంతులకు, సిబ్బందికి "టిప్" ఇవ్వడంతో వాళ్లకె ప్రాధాన్యత ఇస్తున్నారని

దేవుడి ముందు అందరూ సమానమని చెప్పే వ్యవస్థలో హిందూ దేవాలయాలలో ఈ తేడా ఎందుకు.? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

### లక్షల ఆదాయం, ఉచిత ప్రసాదం ఎక్కడ.?

జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం నగరంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటి. హుండీ ఆదాయం, ప్రత్యేక పూజలు, వాహనాల పూజలు, దుకాణాల అద్దెలు, పార్కింగ్ టికెట్లు ఇలా ప్రతి నెలా లక్షల్లో ఆదాయం వస్తోందని ఇంత భారీగా ఆదాయం వస్తున్న ఈ ఆదాయంతో భక్తులకు కనీసం ఉచిత ప్రసాదం కూడా అందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం కేవలం ఒక గంట వరకే తూతూ మంత్రంగా పులిహోర చేసి భక్తులకు అతి తక్కువ పెట్టి దానికి సంబంధించిన డబ్బులను స్వాహా చేస్తున్నారా.? వాస్తవానికి ఆలయం ఉదయం తెరిచినప్పటి నుండి రాత్రి మూసే వరకు ప్రతి భక్తునికి ప్రసాదం అందించాల్సిన బాధ్యత దేవాలయ ఈవోది, అధికారుల ది కానీ ప్రసాదం కూడా ఇవ్వకుండా భక్తుల ను నిలువునా మోసం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### డబ్బంతా ఖజానాకేనా.? లేక అధికారుల జేబుల్లోకా.?

దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ప్రముఖ దేవాలయాలను వ్యాపార స్థలాలుగా మార్చేశారు. ప్రసాదం కూడా ఇవ్వకుండా పులిహోర, లడ్డూలు అంటూ టికెట్లు కేటాయించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వాస్తవానికి భక్తులు హుండీలో భారీగా తమ కోరికలను తీర్చుకోవడం కోసం డబ్బులు, బంగారం, వెండి ఇతర మొక్కుబడులు వేస్తేనే ఉంటారు వాటిని సొమ్ముచేసుకొని అధికారులు భక్తులకు కనీసం ప్రసాదం కూడా పెట్టలేని దీనస్థితికి చేర్చి ఓ వ్యాపార స్థలంగా పులిహోరను, లడ్డూలను అమ్ముకునే స్థాయికి హిందూ దేవాలయాలను మార్చారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖలో ఉన్న ఆలయాలలో ఉండి లెక్కింపు సమయంలో అనేక అవకతవకలకు పాల్పడతారని హుండీ డబ్బులను సైతం కొంతమంది అధికారులు, సిబ్బంది స్వాహా చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. గుడికి వెళ్తే ప్రసాదం కూడా పెట్టలేనంత దౌర్భాగ్యస్థితిలో దేవాదాయ శాఖ దేవాలయల నిర్వహణను మార్చేయడం బాధాకరంగా మారింది. భక్తులు ఇస్తున్న డబ్బులను భక్తులకు తిరిగి సేవల రూపంలో ఎందుకు ఇవ్వడం లేదు.? అని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఎండోమెంట్స్ శాఖ ధోరణిపై అనేక అనుమానాలు..

తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ పరిధిలో ఉన్న అనేక ఆలయాలు ఆదాయ వనరులుగా మారుతున్నాయనే విమర్శలు కొత్తవి కావు. భక్తుల సౌకర్యాలు, పారదర్శక నిర్వహణ, సమాన దర్శనం, ఇవన్నీ పక్కనపెట్టి, ఆదాయం పెంచడమే లక్ష్యంగా మారిందా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యాదగిరిగుట్ట మొదలు ఇతర అనేక దేవాలయాల్లో అన్నిటికీ ఇష్ట రాజ్యాంగ ధరలు పెంచేసి భక్తులను దేవాలయాలకు దూరం చేస్తున్నారు. పైగా దేవాలయ ఆదాయం పెరిగింది అంటూ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా మారింది. అధికారులు ఇష్టారాజ్యాంగ రేట్లు పెంచితే ఆదాయం పెరగకుండా తగ్గుతుందా.? అంటే మీ దృష్టి అంత ధరలు ఎలా పెంచాలి. భక్తుల నుండి ఎలా దోచుకోవాలి అన్నదే తప్ప భక్తులకు సౌకర్యాలు, దర్శన భాగ్యం ఎంత సులువుగా ఇవ్వాలన్న దానిపై ఇటు ప్రభుత్వానికి కానీ అటు అధికారులకు కానీ బాధ్యత లేకపోవడం ప్రజల దౌర్భాగ్యమే కదా. భక్తి భావంతో వచ్చే ప్రజల మానో భావాలతో చెలగాటమాడుతున్నట్టుగా పరిస్థితి ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### ఆలయాల నిర్వహణలో పారదర్శకత ఎక్కడ.?

ఎండోమెంట్ పరిధిలో ఉన్న ఆలయాల నిర్వహణలో పారదర్శకత పూర్తిగా లోపించిందని ప్రతి దేవాలయంలో హుండీ ఆదాయం ఎంత.? ఖర్చులు ఎంత.? లాభం ఎంత.? ప్రతి దేవాలయంలో నోటీసు బోర్డు ఏర్పాటు చేసి ప్రతినెల దానిపై వివరాలు పెడితే బాగుంటుందని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఉచిత ప్రసాదం, తాగునీరు, షెడ్లు, క్యూలైన్ సదుపాయాలపై ఎంత ఎంత ఖర్చు చేస్తున్నారో తెలపాలని వీఐపీ దర్శనాల సంఖ్య.? ఈ వివరాలు ప్రజలకు వెల్లడిస్తేనే అనుమానాలకు చెక్ పడుతుంది. పెద్దమ్మ దర్శనం మాత్రం పెద్దోళ్లకే ఎందుకు.? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత

# నల్లమలసాగర్‌పై తెలంగాణ అభ్యంతరం చెప్పడం తగదు

- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం




అమరావతి (ప్రశ్న న్యూస్) పోలవరం-నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడం సమర్థనీయం కాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఏటా 3,500 టీఎంసీల గోదావరి వరద నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులోంచి 200 టీఎంసీల నీటిని నల్లమలసాగర్‌కు తరలించాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఈ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, పోలవరాన్ని వంశధారతో అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన 20 నెలల్లో తమ సంకీర్ణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో గణనీయమైన ప్రగతి సాధించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించిన తీరును, అభివృద్ధిని అడ్డుకోవడానికి జరుగుతున్న కుట్రలను సభలో ప్రస్తావించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసికట్టుగా పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందుందని, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు విశాఖకు వస్తున్నాయని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నం వద్ద రూ.70,000 కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని కచ్చితంగా నెరవేరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రజారోగ్య సేవలను మెరుగుపరిచేందుకు 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొస్తున్నామని, ఇందులో భాగంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తామని తెలిపారు. ఈ నెల 16న బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటనకు రానున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# వేసవి కాలం.. నిప్పుతో జాగ్రత్త

- హైడ్రా కమిషనర్ రంగనాథ్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. నిప్పుతో ఊహించని ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రతిఒక్కరూ అగ్నిమాపక నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఓ అవగాహనా కార్యక్రమంలో ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, "కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. నగరంలో గతంలో జరిగిన అనేక అగ్ని ప్రమాదాలను విశ్లేషిస్తే, నిబంధనలను ఉల్లంఘించడమే ప్రధాన కారణంగా స్పష్టమవుతోంది" అని తెలిపారు. వేసవిలో పొడి వాతావరణం కారణంగా ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హైడ్రా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని కమిషనర్ వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తేనే ప్రమాదాలను నివారించగలమని, తద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని అరికట్టవచ్చని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో అక్రమ సరోగసీ రాకెట్

- లేడీ డాక్టర్ ను అరెస్ట్ చేసిన ఈడీ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన అక్రమ సరోగసీ రాకెట్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలపై డాక్టర్ అడుతూరు నమ్రత అలియాస్ పచ్చిపల్లి నమ్రతను శుక్రవారం అరెస్ట్ చేసింది. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా, ఫిబ్రవరి 26 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో నమ్రత ఈ అక్రమ దందా నడిపినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. సంతానం లేని దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, వారికి సరోగసీ ద్వారా బిడ్డను అందిస్తామని నమ్మించేవారు. అయితే, పేదరికంతో బిడ్డలను పెంచుకోలేని గర్భిణులను ఏజెంట్ల ద్వారా గుర్తించి, పుట్టిన వెంటనే శిశువులను కొనుగోలు చేసేవారని ఈడీ ఆరోపించింది. ఆడశిశువుకు రూ. 3.5 లక్షలు, మగశిశువుకు రూ. 4.5 లక్షలు చెల్లించి, వారిని సంతానం లేని దంపతులకు అమ్మేవారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ రాకెట్‌పై గతంలోనే హైదరాబాద్ గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి అభియోగాలపై పలు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆ కేసుల్లో 2025 నవంబర్‌లో బెయిల్‌పై విడుదలైన ఆమె, మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఈడీ విచారణకు సహకరించకపోవడంతో తాజాగా పీఎంఎల్ఏ చట్టం కింద అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని ఆసుపత్రి లైసెన్సు రద్దు కాగా, విశాఖపట్నం కేంద్రంగా ఈ దందాను కొనసాగించినట్లు ఈడీ గుర్తించింది. దంపతులనే అసలు తల్లిదండ్రులుగా చూపిస్తూ నకిలీ జనన ధృవపత్రాలు సృష్టించినట్లు కూడా ఈడీ తెలిపింది. ఈ రాకెట్‌లో ఏజెంట్లు, సబ్-ఏజెంట్ల నెట్‌వర్క్ కీలకంగా వ్యవహరించిందని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వివరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588